R.No.M 3152.
LICENCE NO. 4.
Estd. 1930

# జమీన్ రైతు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

| సంపుటం 18<br>సంచిక 9 | శుక్రవారం - 28-2-47 - నెల్లూరు. | వెల<br>0—1—6 |
| --- | --- | --- |

## రైళ్లలో యిక మూడే క్లాసులు

—:0:—

ఢిల్లీ అసెంబ్లీ సమావేశంలో ఒకసభ్యుని ప్రశ్నకు జవాబిస్తూ రైల్వే శాఖా సభ్యుడు జాన్ మత్తయిగారు యిలాచెప్పారు - ప్రస్తుతం రైలుబండ్లలో వుంటున్న నాలుగు (మొదటి, రెండవ, ఇంటర్, మూడవ) తరగతులకు బదులు యికమీద ఇంటర్ తరగతిని యెత్తివేసి మిగత మూడు తరగతులుమాత్రమే వుంటవి. సౌకర్యాల విషయంలో యిదివరకున్న రెండవ, ఇంటర్, మూడవతరగతులను పోలివుంటవి. ఇదివరకటి మొదటితరగతి సౌకర్యాలువుండవు. మూడవతరగతికి సౌకర్యం పెంచబడును. రైలుచార్జీలు అర్థరూపాయకు లోపుగ వుండునవి హెచ్చింపబడవు.

# కాంగ్రెస్ క్విట్ ఇండియా వాదం 1948 లో అమలు !

## బ్రిటీషుప్రధాని అట్లీప్రకటన

రాజ్యాంగ పరిషత్తుపని కొనసాగినా, సాగకపోయినా బ్రిటీషువారు దేశాన్ని వదలుతారు.

### ముస్లింలీగు మొండితనం గెలిచిందా? బ్రిటిషు రాజనీతిలో క్షణక్షణానికి మార్పు!

### — కొత్త వైస్రాయి —

బ్రిటీషు ప్రధాని 20 తేది పార్లమెంటులో చేసినప్రకటన— తలవనితలంపుగా గురుత్వాన్ని పొందింది. పులుసు తీపులు కలిసి చాలా క్లిష్టంగా వున్నది. ఇది భారతీయనాయకులకు ఒక సవాలు!

కాంగ్రెసుకోరిన క్విట్ఇండియా వాదాన్ని ఆమోదించి 1948 జూనులో దేశం వదులుతామంటారు. లీగు కరాచి తీర్మానంప్రకారం రాజ్యాంగ పరిషత్తును రద్దుచేయకపోయినా తగిన ప్రాతినిధ్యం లేదంటూ జీవచ్ఛవం చేసినారు.

కాంగ్రెసు కోరిన వైస్రాయి మార్పునుచేస్తూ తాత్కాలిక ప్రభుత్వంలో మార్పులు చేయక లీగును ప్రోత్సాహపరచినారు.

క్యాబినెట్ మిషన్ ప్రణాళికను రద్దుచేసి, ప్రజాభీష్టానుగుణ్యమైన రాజ్యాంగప్రణాళికగాక 'తామే' ఒకదానిని నెత్తిన పులుమబోతూ వూసరవిల్లివలె రంగులు మార్చినారు.

కాంగ్రెసుకోరిన కేంద్రం మంటగలపి ప్రతిరాష్ట్రానికి సంస్థానానికి స్వతంత్రమిచ్చి 700 పైన రాజ్యాలు కల్పించి, లీగుకు అబ్బబోయ్యే గ్రూపులుగూడ రద్దుచేసినారు.

ఈమాత్రానికే టోరీలు - చర్చిల్ రాద్ధాంతం చేస్తున్నారు.

యిక వివరాలు.

బ్రిటీషుప్రధాని అట్లీ 20 తేది భారతదేశాన్ని గూర్చి యిట్లా ప్రకటించి:—

భారతదేశానికి స్వరాజ్యం అచ్చేటట్లు చేయడం ఇంతవరకు అధికారంలోకి వచ్చినప్రభుత్వాల ఆశయంగా వుండినది. దీనికనుగుణ్యంగా యిప్పుడు పరిపాలనలో భారతీయులకు చాల బాధ్యత ఒనగూరి వున్నది. 1919—1935 చట్టాలు భారతీయులకు చాల హక్కులు ప్రసాదించినవి. 1942 లో సంపూర్ణ స్వతంత్రభారతానికి భారతీయులేస్వయంగా రాజ్యాంగ ప్రణాళికను నిర్మించుకోవలసినదిగా కోరినాము.

ఈ విధానం న్యాయమైనదని - ప్రజాస్వామ్య సూత్రానుగుణ్యమైందని ప్రభుత్వవిశ్వాసము. భారత ప్రభుత్వం భారతీయుల హస్తగతం కావలసిన సమయం వచ్చిందని ప్రభుత్వాభిప్రాయము.

పోయినసంవత్సరంపంపబడిన క్యాబినెట్ మంత్రివర్గ రాయబారం ఎంత కృషిచేసినను ఫలప్రదంకానందున ప్రభుత్వమే కొన్నిసూచనలు చేయవలసి వచ్చినది. దానిఫలితమే రాజ్యాంగపరిషత్తు. తాత్కాలిక జాతియ కేంద్రప్రభుత్వము.

రాజ్యాంగపరిషత్తు అన్ని వర్గాల ప్రాతినిధ్యము వహించవలెననుట యీ విధానానికి ఆయువుపట్టు. కాని, భారతరాజకీయ పక్షాలలో పక్యతలేకపోవుట విచారకరము.

1948 లో అధికార త్యాగము

మొదట, రాజ్యాంగపరిషత్తు సర్వపక్ష అంగీకారంతో చేసిన రాజ్యాంగప్రణాళిక ప్రకారం యేర్పడే ప్రభుత్వానికి అధికారం అప్పగించవలెనని బ్రిటీషు ప్రభుత్వం సంకల్పించుకొన్నది. కాని, అట్టిది సంభవించే సూచనలేవీలేవు. విషయాల నానుడులోవేసి యిదమిద్ధమని తేల్చకపోవడం చాల అపాయకరమని గుర్తించినాము. 1948 జూనులో బ్రిటీషు అధికారమును పూర్తిగా భారతదేశంలో వదలుకోవలయునని యీప్రభుత్వ నిష్కర్షమైన దృఢతీర్మానము. తదనుగుణ్యంగా పదవీపరిత్యాగానికి అనువైన మార్గాన్ని ప్రభుత్వం వెంటనే వెదకదలచుకొంటున్నది.

కాంతిభద్రతలు.

గత శతాబ్దంగా, 40 కోట్లు గలిగిన ఆ మహాఖండం బ్రిటీషు సామ్రాజ్యభాగంగా శాంతిభద్రతల ననుభవిస్తూవచ్చినది. ఇక ఇప్పుడు దేశసౌభాగ్యము అర్థికాభివృద్ధి ప్రజాక్షేమంకావలెనంటే శాంతిభద్రతలు అత్యంతము ముఖ్యములు.

## జమీన్ రైతు— ★
## ★ —భవన నిర్మాణ నిధి.

స్వంతభవనములేక జమీన్ రైతు గత 18 సం॥ లుగా బాడుగయిండ్లలో జరపబడుతున్నది. తామందరి సాయంతో భవనమును కట్టదలచి భవననిర్మాణము నకుగా 300 అంకణముల స్థలమును రు 4500 లకు లోగడకొనుగోలు చేయబడినది. కాని ఇప్పటి కాలపరిస్థితులలో ప్రస్తుతం సామానులువగైరాలు సంపాదించికట్టుట దుస్తరంగా వున్నందున కట్టినయింటినే కొనదామనే ఉద్దేశ్యంతో సదరు స్థలం రు 10800 లకు విక్రయించబడినది.

### భవనం కొనుగోలు

రంగువారివీధి, తిప్పరాజువారి వీధులకు చేరియుండే, అంటే నేడు టపుజా రేషనింగుఆఫీసువుండే యిల్లును, అనగా షుమారు 100 అంకణముల స్థలం, అందులో కట్టబడియుండే షుమారు 60 అంకణముల కట్టుబడిగలిగిన ఇల్లును ( వెనక మైదవోలు వెంగయ్యపంతులుగారియిల్లు అన్నమాట) రు 20 వేల రూపాయలకు కొనుగోలుచేసినాము.

### ఆర్థిక ప్రతిపత్తి.

| | |
| --- | --- |
| ఇంటికొనుగోలు | రు 20,000—0—0 |
| రిజిష్టరు ఖర్చులు | రు 1500—0—0 |
| అవసరమైన రిపేర్లు, మార్పులు,వగైరాలకు కావలసినది. | రు 5000—0—0 |
| మొత్తం | రు 26500—0—0 |

ఇందుకుగా మావద్దవుండేది,

| | | |
| --- | --- | --- |
| స్థలం అమ్మకంతాలూకు | రు 10800-0-0 | |
| భవన నిర్మాణనిధిక్రింద వసూలైనది | రు 1200-0-0 | |
| చిల్లర | రు 2000-0-0 | |
| మొత్తం | రు 14000-0-0 | రు 14000-0-0 |
| పోను కొరత | | —రు 12500-0-0 |

ఇక పన్నెండువేలా అయిదువందల రూపాయలు కావలసియున్నది.

" జమీన్ రైతు " పత్రిక గత 17 సంవత్సరములుగా జమీన్ రైతులకు, రైతులకు పల్లెకు యేవిధంగా సేవచేస్తున్నవిషయం తమకు తెలియనిదిగాదు. కావున తామెల్లరు అభిమానించి విరాళములొసంగి సాయపడప్రార్థన. ఇచ్చినవిరాళములు ఎప్పటికప్పుడు జమీన్ రైతులో ప్రకటించబడును.

ప్రజామోదమును పూర్తిగాపొంది, ఆ ఆమోద పునాదులపై భద్రంగా నిర్మింపబడిన శాంతిభద్రతలు కాపాడగలిగి, న్యాయసమ్మతమైనపాలనను సాగించగలిగిన ఒకభారతీయప్రభుత్వమునకు అధికారమును అప్పగించవలెనని యీప్రభుత్వ అభిమతము. కాబట్టి యీబాధ్యతను వహించుటకు అన్నిపక్షాలు యీవరిహేను మాపాలలోపల స్పర్థంమాని ఏకమగుట అత్యంత అవసరము.

ఈలోపల కార్యవిధానం.

అనుకొనినట్లు సర్వపక్ష సమ్మతమైన రాజ్యాంగ

—కొరవ 8-వ పేజీలో.

జమీన్ రైతు, నెల్లూరు.

విధేయుడు,
నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగ్ ఎడిటర్.

## ది మెట్రోపాలిటన్ యిన్స్యూరెన్సు కంపెని లిమిటెడ్

( హెడ్ ఆఫీసు కలకత్తా )

యిదేవయస్సుగల హిందూదేశపు భీమాకంపెనీలలో ఎక్కువ అభివృద్ధికివచ్చిన భీమాకంపెని

| | |
| --- | --- |
| 1946 లో జరిగినపని .... .... .... .... | 3 కోట్ల 52 లక్షలకుపైగా |
| తే 31—12—45 దిన లైఫ్ యిన్స్యూరెన్సు పండు.... .... .... | 66 లక్షలకుపైగా |
| ప్రీమియం వసూలుబడి .... .... .... .... .... | 33 లక్షలకుపైగా |

యీ అభివృద్ధిచెందు భీమా కంపెనీలోచేరి దానియొక్క లాభమును పొందుము.

వివరములకు :

జి. సింహాద్రిరావు
యిన్స్పెక్టర్ ఆఫ్ ఏజెంట్సు
కందుకూరు.

లేక

బ్రాంచి సెక్రెటరి
మెట్రోపాలిటన్ యిన్స్యూరెన్సు కంపెని లిమిటెడ్
52, 53 [illegible]

**యోగరత్నాకరము**

ప్రథమ ద్వితీయ సంపుటములు 13—0—0

( విడివిగా ప్రత్యేకము )

గ్రంథములు దొరకుచోటు ;

పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు

ఆరోగ్యభవనం—రంగనాయకులపేట, నెల్లూరు.

డాక్టర్ కింతంపెట్లు విష్ణువర్ధనరావుగారు,

గవర్నరుపేట బెజవాడ లోను.

**రత్నపురుషలేహ్యం**

ఆంధ్రదేశమునందు మొదటినుండియు ప్రసిద్ధికెక్కినది.

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

కాకర్ల కామాక్షయ్యగారి

**పక్షవాత నివారిణి డిపో.**

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, ధనుర్వాతం, వణుకు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించి వేరి ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధము సెట్ రూ. 7—0—0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,

నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,

183 కాకర్లవారిపేట, నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు

**గుండాల పేరారెడ్డి**

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

డాక్టర్ వెంచల్స్

**చర్మరంజన్**

(రిజిష్టర్డు)

చర్మరోగములకు

చర్మరంజన్ డిపో నెల్లూరు

**సుధాచంద్రిక.**

"అన్ని శగలను అద్భుతముగ తగ్గించును"

అన్నిచోట్ల దొరకును

క్షీరసముద్రం ఫార్మసీ.

దానవాయిపేట :: రాజమండ్రి.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ

**దివాకర స్టోర్స్**

ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

**మనవి**

**ఆనందసుధ** సమస్త వ్యాధులకు 8 ఔ॥ సీసా రు 3—0—0.

*

**ఆరోగ్యసుధ** సమస్తసెగ సవాయి వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4—0—0.

*

**స్త్రీసుధ** స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4—0—0.

*

Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్సు,

రాజమండ్రి :: (M.S. M. RY.)


# లోకాభిరామాయణం

మండి జగన్నాథం

పరిషత్తుమీద బ్రిటిష్ అఘాతం

1948 జూన్ ఆఖరుకు మనదేశంలో నుంచి బ్రిటిష్‌పెత్తనం తరలిపోతుందని స్పష్టంగా, బిగ్గరగా అట్లీఅన్నయ్య ప్రకటించారు. ఇది సుగుణమే.

ఇంతకుమినహా, ఆ ప్రకటనలోవుండే అంశము లన్నీ కేవలం డొంకతిరుగుళ్ళు. లేదా అవసవ్య ప్రసంగాలు లేదా పచ్చిఅబద్ధములు ఐతే. పరజాల ప్రయోగంలో ఇంద్రజాల మహేంద్రజాల విద్యలు నేర్చిన నిపుణులుగనుక బ్రిటిష్ రాజకీయవేత్తలు ఎవరైనా పచ్చిఅబద్ధంచెప్పినా, అది అవిధంగా మనకు సాక్షాత్కారంగాకుండా విషయాన్ని సంగ్రహంగా ప్రకటిస్తారు. చెప్పరానిమాటను ప్రకటనలో అప్రధానమైన స్థానంలో ఇరికించి. చెప్పదగిన మాటనుగట్టిగాచెప్పి తప్పుకుంటారు. అశ్వత్థామాగతః (కుంజరః) బ్రిటిష్ సాంప్రదాయిక రాజనీతి.

ప్రజాపరిషత్తు సంపూర్ణమైన ప్రాతినిధ్యం కల్గివుండలేదని అట్లీఅనడం విపరీతం. తెలిసి చెప్పిన అబద్ధం. ఇదివరకే పరిషత్తు అధ్యక్షులు బాబూ రాజేంద్రప్రసాద్ పరిషత్తుయొక్క సంపూర్ణ ప్రాతినిధ్యాన్ని వివరించినారు. ఆ వివరణ అనంతరం కూడా పరిషత్తు ప్రాతినిధ్యమును శంకించేవారు వెర్రివారు, మూర్ఖులు లేక మోసగాళ్ళుకావలెను. చిత్తశుద్ధిగలవారు మాత్రం కానేరారు. బ్రిటిష్ పెత్తందారులు పిచ్చివాళ్ళులేరు. మూర్ఖులైతే, అమూర్ఖానికి స్వీయ సామ్రాజ్యప్రయోజనమే కారణం.

రెండవపేచీ: రాజస్థాన తిరుగుబాటుకు ప్రోత్సాహం. ఇటీవలే పరిషత్తులో రాజీపడేటందుకైనా బరోడా. దక్కను సంస్థానాలు, దరిమిలాన భోపాల్‌నవాబ్, సర్ సి. పి. నడిపించేబృందం సిద్ధపడినవి. రాజ్యాధికారం బ్రిటిష్ పీఠంనుంచి సంస్థానాధిపతులకు చెందవలెననే సర్ సి. పి వాదం అడుగంటింది. ఇప్పుడు అట్లీ ప్రకటనప్రకారం బ్రిటిష్‌పీఠం సంస్థానాధిపతులతో ప్రత్యేకమైన అధికారాల-అప్పగింత-అగ్రిమెంటును చేసుకుంటుంది. ఇది దుర్గతన్నా. 'బ్రిటిష్ ఇండియాలో సర్వాధికారం ప్రజలదైతే. సంస్థానాలలో అధికారం సంస్థానప్రజలది. ప్రజలందరికీ ప్రతినిధులు. ప్రజావాణి పరిషత్తు. అందుచేత పరిషత్తు నిమిత్తంలేకుండా అధికారాన్ని ఒకరికి అప్పగింతచేయడం అసంబద్ధం.

మూడవపేచీ: అన్నిపక్షాలు అంగీకరించి పరిషత్తు ద్వారా ఒక రాజ్యాంగం తయారుగాకపోతే. అధికారాన్ని కేంద్రానికో, రాష్ట్రాలకో అప్పగించడం జరుగుతుంది.

అన్నిపక్షాలు ఎందుకు అంగీకరించలేకపోయినవి? వేవెరీయుండ్వారా, దేశంలోగల మొండిశక్తులకు ప్రోత్సాహం కల్గించిగనక అంగీకారం కుదరలేదు. దేశంలోవుండే బుద్ధిమంతులందరు అంగీకరించినా, మూర్ఖతిమూర్ఖులు కొందరు మొండికిపడితే. అంగీకారం కుదరనట్లు భావించడం న్యాయమేనా?

చిత్తశుద్ధిగల బ్రిటిష్‌ప్రభుత్వమే నిజంగావుంటే. పరిషత్తును సంపూర్ణంగా బలపరచి, దాని కార్యక్రమమును నిర్విఘ్నంగా కొనసాగించనిచ్చి, తదనంతరం నిర్ణయమైన "వారసు"లకు అధికారాన్ని మర్యాదగా అప్పజెప్పివెళ్లను. కాని సంకల్పశుద్ధి-బ్రిటిష్‌రాజ్యతంత్రం మొదటినుంచీ దూరదూరంగానే వుంటున్నవి. బ్రిటిష్ ప్రకటనలోని పదజాలంలో అవి రెండు దగ్గరకువచ్చినట్లు కన్పించవచ్చును గాని, వాస్తవంగా వాటివైరుధ్యం విజ్ఞులకు సుస్పష్టమే.

ఇంతేగాక ముఖ్యవిషయం మరొకటి వున్నది. బ్రిటిష్ - భారతవ్యాపార బాంధవ్యం దీర్ఘకాలంగా. స్నేహపూర్వకంగా వుండినదనీ, ఇకనీదగూడా. ఇతోధికంగా స్నేహం పెంపుకాగలదనీ అట్లీ ఆశించాడు.

బ్రిటిష్ - భారతసంబంధం పరిపూర్ణంగా మనకు విరోధంగాసాగిన బ్రిటిష్‌కలాపం వ్యాపారంలోనే మనల్ని ఇంతవరకుతెచ్చింది బ్రిటిష్‌వ్యాపారి. మన కరువుకాటకాలకు, గర్భదారిద్ర్యానికి కారణం ఆ పెద్దమనిషే. వానిలాభంలో భాగం పంచుకుంటూ అట్లీపార్టీకూడా నాటకమాడింది. దీర్ఘకాలంగా బ్రిటిష్-భారతవ్యాపార సంబంధంవున్నమాట వాస్తవమే. అచిరకాలంలో పూర్ణసంబంధం అంతమైపోగలదు. పోవలెను. నూతనబాంధవ్యం నూతనపరిస్థితికి అనుగుణంగా ఏర్పడడం సముచితం.

అందుచేత-యూరా వాలా-కుల్లుకుతేలింది ఏమంటే మన పరిషత్తును చంపేటందుకు బ్రిటిష్ ప్రభుత్వం దక్కానిమార్గం కనిపెట్టింది. పాతవైస్రాయిని పూరికి. కొత్తవైస్రాయినిపంపి. 1948 జూన్‌లోగా అధికారం అప్పజెప్పిరమ్మన్నది. దానికి షరతులు విధించింది. పరిషత్తు భగ్నమైపోతుందనే విశ్వాసంలోనే ఈ ఏర్పాటుజరిగింది.

నెహ్రూజీఅన్నట్లు అట్లీప్రకటన మనకు సవాల్. మన పరిషత్తుకు సవాల్. పరిషత్తును రక్షించుకొని, నిర్విఘ్నంగా దానిపని నెరవేరేటట్లుచేస్తూ, ఈలోగా దేశంలోని సర్వవిధములైన సామాన్యప్రజల శక్తులను ఏకాగ్రా జాతీయపతాకచ్ఛాయన సమీకరించి, సిద్ధంగా మనం వుంచేనేగాని-1948 జూన్ అనంతరం బ్రిటిష్‌పెత్తనం తరలిపోదు. కాంగ్రెస్ అధ్యక్షుని కంటతడిపెట్టే గొడవంప్సి 'పోరాటము-నమీకరణా'లేని పార్లమెంటరీ వ్యావహారికంవల్లనే ఏర్పడినవి. ఆనవాహల్యాన్ని పరిపూర్ణంగా కాంగ్రెస్‌వైపు మళ్ళించి, మనకు శత్రుశేషానికి పేచీవచ్చినపుడు బలప్రదర్శనానికి మనం సిద్ధంగా వుండకపోతే, ఇంతవరకు మనం సాగించిన పోరాటం ఫలితం మనకు దక్కదు.

నవీర్ద-బిర్లా హిందూస్థాన్ జెట్ మోటార్ పందాలో మనకు అత్యంతాగం రాజ్యమే స్వరాజ్యమని విశ్వసించేపక్షంలో అట్లీకి మనం కృతజ్ఞులం. లేదా. మన శత్రుశేషాన్ని స్వరూపనాశనం తేనేటందుకు కంకణబద్ధులం గావలెను.

అనగా పేటంచు పంచల ప్రాబల్యంస్థానే జాతీయోద్యమంలో విప్లవోన్ముఖులైన వర్గముల పలుకుబడి హెచ్చుకావలెను. తీరికగల పెద్దమనుష్యుల రాజకీయ సంచలనమునకు బదులుగా నిత్యం జీవన్మరణ సంగ్రామంలో నిమగ్నమైన ప్రజాసామాన్యం విప్లవకరమైన జాగృతిపొంది. ఆందోళనలో పాల్గొనవలెను.

యుద్ధానంతరం. అపూర్వమైన చైతన్యం, జాగృతి అశేష జనసామాన్యంలో కలిగింది. దానిని విపరీత ధోరణిలోకి దించి, అనవసరమైన సమాజమునకు కంటకమైన మార్గంలోకి కొందరు త్రిప్పుతున్నారు. మతం అనే మచ్చుపొడిచల్లి. కొందరు అమాయక ప్రజలను మతకలహంలోకి ఈడుస్తున్నారు. ఇవి రెండు జాతీయ వ్యతిరేక మార్గములు. వీటిని తప్పించేటందుకు జనసామాన్యంలో విప్లవ రాజకీయ జాగృతిని కల్గించడమే మార్గము. అది వినా సర్వం శూన్యం. పరిషత్తును రక్షించేది, జనసామాన్యాన్ని పెడత్రోవకోకి పోనీయక కాపాడేది, ప్రబలంగా బ్రిటిష్ సామ్రాజ్యతంత్రాన్ని విరోధించేది అదొక్కటే మార్గం. 1948 జూన్ లోగానే శత్రుశేషాన్ని రూపుమాపగల్గింది ఆదేమార్గం.

## ధాన్యం నిల్వలు-ప్రభుత్వ హెచ్చరిక.

ధాన్యంధరలు పెరుగుదల సందర్భంలో చెన్నరాష్ట్ర ప్రభుత్వంవారీవిధంగా ప్రకటించారు. ఆహారధాన్యం అమ్మకానికిగాను, ప్రస్తుతానికి, దొవన్నురిచ్చే అభిప్రాయంలేదు. ఇప్పటికి ధరలను పెంచుటకు ఇండియా ప్రభుత్వం అంగీకరించడంలేదు. అందువల్ల ధరలు పెరుగునసే అభిప్రాయంతో వరకు నిల్వచేసి ఆరుమూలంగా యేర్పడే నష్టాలకు లోనుగాకుండా రైతులు తమ ధాన్యంను వెంటనే ప్రభుత్వపు సేకరణోద్యోగులకు విక్రయించాలని సలహా యిస్తున్నారు.

ఈ ప్రకటననమనరించి రైతులు తమ నిల్వలను విక్రయించవిమెదలు. కొరతప్రదేశాల్లో పరిస్థితులు అసంతృప్తికరంగా వున్నందువల్ల ధాన్యసేకరణ నిబంధనలను అమలుజరుపవలసి వస్తుంది.

### తిరువాన్కూరు సంస్కరణలు

తిరువాన్కూరు సంస్థానంలో రాబోవు కొత్త సంస్కరణలలో సవ్యాపసవ్య విశేషములు, సవ్యం ఒకటి - అపసవ్యం రెండు, ఈవిప్పత్తిలో వున్నట్లు తోస్తుంది.

(1) వయసువచ్చిన వారందరికీఓటు (2) వీరంతా ఎన్నుకున్న శాసనసభ్యులలోనుంచి ఎన్నికపొందిన కమిటీలు పరిపాలనలో నిరంతరం సలహాలిస్తూవుంటవి. (3) అధిపతిలేక దివాన్ నామినేట్‌చేసే శాసనసభ్యులు ఎవరూవుండరు.

ఇంతవరకు బాగానేవుంది. ఈశాసనసభలు, వీటి కమిటీలు పరిపాలనకు బాధ్యులయితే దేవుగ్గా వుండును, కాని ఆ విధంగా జరగదట అధిపతికుటుంబీకుల్సు, సంస్థాన 'విదేశీవ్యవహారం, మిలిటరీశాఖ ఇత్యాది ముఖ్యాంశాలు శాసనసభలు, కమిటీలు చర్చించి తీర్మానించవు రాదనగరు. దివాన్‌గిర్ వాటిని తీర్మానించుతవి. దివాన్‌గిర్ రాజప్రసాదం వరప్రసాదులైన దివాన్‌హయామునకు సలహా ఇవ్వడమే కమిటీలపని ఐతే పచ్చిన విషయాలన్నీ శాసనసభ చర్చించగలదనీ. దివాన్‌కు శాసనసభకు అభిప్రాయభేదంవస్తే. అట్టిభేదాన్ని వ్రాతమూలకంగా దివాన్ విపులీకరించి, రాజ్యముద్రపొంది, చట్టముచేయగలడనీ అన్నారు.

ఇది అమెరికా మాడెల్‌అట. మైసూర్‌మాడెల్, నైజాంమాడెల్ వేరేవున్నవి.

సంస్థానప్రజలు కోరేది బాధ్యతాయుత పరిపాలన మాడెల్. ఇతరనమూనాలు వారికి దూరాం దూరాం దివాస్థిరీలతంత్రాలు కల్పించిన, ఈనమూనా రాజ్యాంగాలు తమకు వద్దంటున్నారు.

# ఇనాం - మొఖాసా - జమీన్‌దార్ల

## ఉమ్మడి నిరంకుశత్వం

## రాష్ట్రమంతా యీ రైతులుపడేబాధ వర్ణనాతీతంగావున్నది

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసధ్యక్షుని ప్రకటన

రాష్ట్రమంతట జమీ, మొఖాసా, యినాందార్లు రైతులను భూములనుండి నెట్టుటకుముందు అబద్ధపు క్రిమినల్ కేసులు, సృష్టించి కక్ష తీర్చుకొనుచు. పోలీసువారి సహాయంతో రైతుల హక్కులకు భంగం తెస్తున్నారు. విచారణలేకుండానే 107, 144 సెక్షన్ ప్రయోగింపబడుతోంది. ఇది సహించరానివిషయం.

రైతురక్షణ చట్టప్రకారం రైతులు భూమిలోనుండి కదలరాదు. చట్టమును నిర్లక్ష్యంచేసి రైతుల బాధించుట అక్రమం ప్రభుత్వ నిర్ణయప్రకారం అధికారవర్గం రైతులకు సహాయంగా వుండాలిగాని జమీందార్లకు సహకరించుట అన్యాయం. రైతు కోర్టుల కెక్కి వ్యవహారించుకొనుట నష్టదాయకము. దల్లవల్లి ఎస్టేటులో 500 ఎకరములకుపైగా పంటలేక నష్టపడినది. ప. గో. జిల్లా బోతునూరులో మొఖాసాదారు, నిందువంటలమీద రైతుల పెడలగొట్టుటకు పోలీసువారిసహాయం పొందినారు. రైతులకు తిండిలేదు, పశువులకు మేతలేదు, కాళీపల్లం జమీందారు యిదేచర్య జరుపుచున్నారు. నందిగామ, వేములపల్లి అగ్రహారం, విశాఖజిల్లాలో కొన్నిచోట్ల యిట్టి సంఘర్షణలే జరుగుచున్నవి జమీందారీ నిరంకుశచర్యలు యిలాసాగుతోంటే చట్టవల్ల ప్రయోజనమేమి?

అన్నిప్రాంతములలోను కాంగ్రెస్, కిసాన్‌కాంగ్రెసు సంస్థలు జోక్యంతీసికొని రైతుల క్లిష్టస్థితిలో కాపాడగోరుచున్నాము. ప్రభుత్వ వుద్యోగులు రైతుల హక్కులగుర్తించాలి.

# రైతులమీద జమీన్దార్ల దీర్ఘప్రతీకక్ష

## రామన్నపల్లె చెఱువుదుస్థితికి శింగనపాలెం రైతుల అంగలార్పు

నెల్లూరుజిల్లా దర్శితాలూకాలో వెంకటగిరి జమీందారీలోని రామన్నపల్లిచెరువు శింగనపాలెమను మా గ్రామానికి ఏకైకముగా మాకు జీవనాధారమై వున్నది. కాని యిప్పుడది మరమ్మతులేక అత్యంత దుస్థితికిపాల్పడి చిన్నచెరువులలో ఒకటి. దీన్నిఇటు మీరాదారుగాని, ప్రభుత్వంగాని మరమ్మత్తు చేయించి మా జీవనాధారమును 'నిలబెట్టకుండా వుంచటం చాల శోచనీయము.

దీన్నిగురించి రాజాగారికిప్పటికి తలవెంట్రుకలన్ని అర్జీలు పెట్టుకున్నాము. దిక్కులేదు. ఎప్పుడైనా 'చెరువుచూసిన' ఆఫీసరొక ఒకాయనవచ్చి పూర్తిగా మొఖంచూసి పోతాడు. అంతేగాని నేటివరకు చెరువు మరమ్మత్తు విషయమై యెవరికీ శ్రద్ధ కనిపించలేదు. నీరువచ్చే ఆదినుచూచి, వచ్చిననీరు గండులగుండా జారిపోతుందేమోనని రాజాగారికి అర్జీలంపుకొని సహాయమువంపేకొద్దిగ వ్యవధికావచ్చునేమోనని స్వంతఖర్చుతో గండిలు పూడ్చుకుంటే దానికి గతి-మోక్షంలేదు. ఇటువంటి ప్రజాపరిపాలకులు మాకు యేలికలైనారని విచారించేందుటకంటె యీ దుష్టగ్రామాల్లో మమ్ములను బ్రతుకమనిపంపిన దేవుణ్ణే నిందించుకోవాలె.

ప్రస్తుతమీ రామన్నపల్లిచెరువు దాదాపు 5 ఫర్లాంగుల కట్టయి. సుమారు 90 ఎకరముల వైశాల్యము చెరువులోతట్టు కలిగియున్నను, అంతర్భాగమంతా గడ్డతేలి మిట్ట ఎత్తెముపోల్చి వుండుటకారణంగా వచ్చిన నీరంతయూ ఎప్పటికప్పుడే తగ్గుముఖంపట్టి మురయుండున్న అలుగుండ్వారా వెళ్ళిపోవును. కనీసం ఒకటిన్నరనెలపాటైనా నీరు నిల్వయుండుటకవకాశములేకున్నది. అందువల్ల ఒకకారు వరిపంట పండాలంటే కనీసం ఆరువర్షాలైనా చెరువు నిండితేనేగాని గత్యంతరంలేదు. కాని, దీనికుంటే నీటి"ఒరవ" సాధారణంగా మా తాలూకా చెరువులలో లేనిది లేదనుట యధార్థము. చెరువునకు ఉత్తరదిగ్భాగంగా సుమారు 15 మైళ్లదూరములో అత్యున్నతమునైన వెల్లెల పర్వతారణ్య ప్రదేశములు గలవు. అక్కడ పుట్టుచేసుకొని అందువర్షజలమంతా పెద్దవాగులద్వారా రామరాను పొట్లపాడు, దొనకొండ, (గంగవుందేవ) గంగవరం, ఇలవంపాడు, తుమ్మెదలపాడు, మున్నగు గ్రామ చెఱువుల్లో క్రమక్రమంగాచేరి, ఎక్కువనీరెల్ల అలుగులద్వారా నొక గంభీర జలప్రవాహంగాపారి, మా చెరువుకోవడి. స్వల్పకాలంలోనే చెరువునింపి, తరిమ్మా నీరుయావత్తు వృధగా వారముదినములవరకు విరివిరామంలేకుండా రెండు అలుగులద్వారాపార్లి అభయకు కవ్వంవాగు పాలగుచున్నది. అట్లు వృధాగా పమ్మయ్యేజలమంతా నిల్చుటకు తగినంత దృఢమైన స్థితిలో కట్టయేవున్నట్లయితే కంభంచెరువు తరువాత ఈ రామన్నపల్లిచెరువే గొప్పదిగా పరిగణింపబడుననుట నిర్వివాదాంశము.

ఇప్పుడీ దుచెరువుక్రింద పారుదలఅయ్యే మాగాణి సుమారు 160 ఎకరములుంటవి. కొంత బంజరు పోగా తక్కినసాగు 100, 120 ఎకరములకన్న జాస్తిలేదు. ఇందుకుగల ముఖ్యకారణము చెరువు కాపాడింపని హీనదశయే. ఆయితే, యింత విస్తీర్ణప్రదేశానికే జలం పూర్ణంగా నష్టము చేయలేని యీ చెరువును మరమ్మత్తుచేయించడంద్వారా దాన్ని తమస్థితికిచెచ్చినా ప్రయోజనమేమా అన్న సందేహానికి అవకాశమివ్వకుండా ఇంకను పారుదలకాదగ్గవి మాతాలూకా భూములుగాని, మాకు సమీపమగు బండివెలిగండ్లగ్రామం తాలూకుభూములుగాని దాదాపుగా 900 ఎకరాలకు మించేవుంటాయని చెప్పవచ్చు. కాబట్టి ప్రభుత్వంవారికి మాపై నిప్పటికైనా దయవచ్చి మాచెరువు బాగుపడ్డట్లయితే, చిరకాలమునుండి అన్నవస్త్ర దారిద్ర్యాలతో అల్లాడు మేమున్నూ మా గ్రామాలున్నూ దినదినాభివృద్ధిగాంచుటయేగాక దీనివల్ల నరిగ్రామాలు-అనగా లింగన్నపాలెం, బసిరెడ్డిపల్లె బండివెలిగండ్ల, ఎఱ్ఱవోలనపల్లె, గంగపాలెం ఇత్యాదిగ్రామాల కూలినాలిచేసుకునే పేదజనులంతా సంవత్సరంలో కనీసం ఆరునెలలపాటైనా నిరపాయంగా, సుఖంగా జీవయాత్ర గడుపుకొంటారనుటకెట్టి సందియముండనేరదు.

కనుక ప్రజాప్రతినిధులవంటి నేటి కాంగ్రెసు మంత్రులైనా మా చెరువువంకచూచి, మరమ్మత్తు చేయించి మాకు జీవనోపాధియను నాధారమును కల్పించమని ప్రార్థించుచున్నాము.

—గ్రామరైతులు.

## చెవులు తెగిన మట్టిపూడి చెఱువు

మా గ్రామం వెంకటగిరి జమీందారీలో ఒకటి. యీ గ్రామ పెద్దచెరువులో 2-11-46 కు ముందు ఒకనెల నీరుయున్నందున ఆ సంబంధమాగాణి 300 యకరాలలో సుమారు యు 100-0 ల మెట్ట గొలుసుల సాగుకాలంది మూసుమాసముల పైరు అయినది. 2-11-46 మొదలు 8-11-46 వరకు కురిసిన అపరిమితమైన వర్షమువలన సాగులు వస్తేరాలు ఏకమై చెరువుమీదపడి అప్పటకు వసతిలేని బలాన్నవమై చెరువు దక్షిణము కొమ్మున గండిపడి కట్ట తెగిపోయినది. దక్షిణము అలుగు సగంతెగి ఎత్తుకపోయినది ప్రవాహము గ్రామములోనికివచ్చి చాలాఇండ్లకు నష్టముగూడా కలిగినది మాగాణిలోని పైరు వరదపాలు అయినందున్న సుమారు రూ 6000 లకుపైన నష్టమునంభవించినది.

జమీందారు సుమారు 20 సం॥ల నుంచి చెరువు మరమ్మత్తు చేయించియుండనందున పైదుష్ఫలితము కలిగినది శిస్తులు నిర్బంధముగ వసూలుపరచుకొనుటయే గాని బలాత్కారములరిపేరు, రైతులకష్టములను గురించి యోచించుటలేదు. గవర్నమెంటువారైనా మాదుస్థితిగురించి విచారణచేసి తగుచర్య తీసుకొనవలయునని ప్రార్థించుచున్నాము

—అగ్రామరైతు.

## సూళ్ళూరుపేటతాలూకా జమీన్‌రైతుల చెప్పరానిఘోష

నెల్లూరుజిల్లా సూళూరుపేట తాలూకాలోని వెంకటగిరి జమీందారీగ్రామాలుగూడలివారిపాలెం, మాంబట్టు, వెండ్లూరుపాడు, కొన్నెంభట్టు, కొదలూరు, మన్నారుపోలూరు (ఒకభాగం), సూళూరు (ఒకభాగం), పురిపెంద్ర, కొందూరు, అర్కలంపేట, గద్దగుంట, అండగుండాలం, చేనిగుంట, నరసింగపురం యీగ్రామాల రైతులు తమ కష్టతరంగాలను యీక్రిందివిధంగా ఆలాపించుకుంటున్నారు.

నేడు మేమంతా కేవలం నిస్సహాయులంగా మేల్కదిపోయివున్నాము. జమీందారీరైతు యీనాడు యెట్టి పరిస్థితిలోవుందేదీ వివరించి చెప్పనేవవిలేదు.

పోయినసారి కాంగ్రెసుమంత్రులు తయారుచేసిన యెస్టేటుల్యాండుబిల్లు మాదురదృష్టవశాత్తు చట్టంకాకుండాపోయింది. ఈలోపల మేము యెన్నికష్టాలపాలైనామో, మరల కాంగ్రెసువారు రావాలని యెంతగా వాంఛించామో అందరికీతెలుసు. ఇప్పుడు కాంగ్రెసు మంత్రులొచ్చారు గదాయని సంతోషాన్ని తెలుపుతున్నాము.

అప్పులచట్టం వచ్చినపుడు అదికేవలం గవర్నమెంటు రైతులకే వుపకరించిందిగాని జమీందారీ రైతులకుయెంతమాత్రం సాయపడలేదు. జమీందార్లు పేదరైతులనుండి శిస్తులబాకాయీలకంతా పత్రాలను వ్రాయించుకొని కాసుపోనీకుండా అంతా కోర్టులకెక్కించారు. ఈబాధనుంచి యిప్పటికైనా బైటతోయండి.

### పాములకొల్వకు అనకట్ట.

అదియునుగాక మాప్రాంతంలో ప్రవహించే పాములకాల్వకు గూడల్వారిపాలెంవద్ద అనకట్టకట్టిస్తే పారుదలకొరతగావుండే 6000 యకరాల మాగాణి భూమిన్నీ, 1200 యకరాల మెట్టభూమిన్నీ, 1000 యకరాల పోరంబోకుకున్ను నీరుపారి మాగాణిగా సాగుకాగలదు. ఈఅనకట్ట ఆధారంతో యీప్రాంతములోని చెరువులన్నిటినీ నింపుకోవచ్చు. సైనుదిహరించిన అనకట్టనే 3 మైళ్లకుపైన కాదూయదగ్గరే

—కొనవ 6-వ పేజీలో.

## కొండప్ప - గంగాపాళెంచెఱువులుతెగి రిపేరు చేయించమని రామాపురంరైతులు మొత్తుకుంటున్నారు

రామాపురంగ్రామం దర్శిడివిజన్ వెం: బగిరి యెస్టేటులో చేరియున్నది. సదరుగ్రామానికి కొండప్ప గంగాపాళెం అనుచెర్వులు 2 గలవు 2 చెర్వులక్రింద 300 యకరములపైన సాగుఅగుచూ 2 కార్లు వరి పైరు వేసుకుంటూ ప్రజలు జీవనాధారము చేయుచున్నారు. కొండప్పచెర్వు అనునది 1845 ఫసలీలో తెగి యింతవర్కు బాగుచేసియుండలేదు. సదరు చెర్వుకు దశబంధదార్లు సంబంధించియున్నారు. ఇప్పటివరకు దశబంధదార్లుకాని, ఎస్టేటువారుకాని రిపేరు సంగతి మరచియుండి శిస్తు వసూలుమాత్రము మాగాణికి పూర్తిరేటు యెస్టేటువారు వసూలుచేస్తూయున్నారు. కమిషనుసంగతి, రిపేరీసంగతి రైతులు ఎస్టేటువారికి అనేకపర్యాయములు చెప్పుకున్నను, విని వినిపించుకొనక వారిధోరణిలో వారు పడియున్నారు. యిది యిట్లువుండగా మూలగునక్కమీద తాటికాయపడ్డట్లు 2 వది అయిన గంగాపాళెం చెర్వుకూడ 1355 ఫసలీలో తెగిపోయినది. అటువంటి సందర్భములో రైతులు, ప్రజలు యేవిధముగా జీవనాధారము చేయవలసియున్నదో ఆలోచించవలసియున్నది. దేశములో కొమటాన తొలగగలందులకు ప్రభుత్వము, ప్రజలు అనేకవిధముల ప్రయత్నించుచుండగా రెండుకార్లుపండు చెర్వులను శిస్తు వసూలుమాత్రముచేస్తూ వారిభోగవిలాసముల సోంబారుచూ ప్రజల జీవనాధారముచూడని రిపేరుచేయని యీ ఎస్టేటుప్రభుత్వము రాక్షసకృత్యములు నరపించుచున్నది. ప్రస్తుత ప్రభుత్వమువారైనను ప్రజలకు ఇటువంటి కష్టములను తొలగించక యెప్పుడో యేనాడో జమీందారీబిల్లును మారుస్తాము అంటూయున్నారేగాని కూలిపోయే రైతులను నిలువబెట్టుటకు ప్రయత్నించవలెరి. అందువలన రైతులు నిరుత్సాహులై నానాకష్టముల పాల్పడుచూయున్నారు. మరియొకప్రక్కన యిదేసమయముగానెంచి జమీందారు వుద్యోగస్తులు రైతులపైనమూపు పరాక్రమము చెప్పవలవిగాకయున్నది. సదరు చెర్వుల రిపేరుసంగతి గురించి నెల్లూరుజిల్లా కలెక్టరువారికిన్ని కందుకూరు డివిజనల్ ఆఫీసరువారికిన్నీ 15—9—46 తేదీ పిటీషనులు పెట్టియున్నారు. కాని అందునుగురించి ఏమిచర్య తీసుకొనలేదు. యిట్టికష్టాలలో రైతులు బాగుపడి కొమటాల నివారణకుగాను ధాన్యం వుత్పత్తి చేయవలెనంటే ప్రస్తుత రాష్ట్రప్రభుత్వమువారు చేయవలసిన మిగతా చట్టములమాని జమీందారీ నీటివసతులను స్వాధీనపరచుకొని రిపేరుచేయించినయెడల దేశము అభివృద్ధిగా వుత్పత్తికాగలదు. ప్రస్తుత జమీందారీ దుష్టాచారాన్ని త్వరలో తొలగిస్తూ ఇరిగేషను పనులను స్వాధీనపెట్టుకొనగలరని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వమువారిని అనేకవిధముల ప్రార్థిస్తూయున్నాను.

యం. అంజనేయులు,
గ్రా. కాం. సం. కార్యదర్శి, కొర్నపకోట.


ఉజ్జ్వలమైనసతీత్వము



పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయరోగ నివారిణి.



అరుణ యిందోషములను పోగొట్టి, పరిపూర్ణ స్త్రీత్వమును ప్రసాదించగల స్వయం సంపూర్ణమగు ఔషధము. అట్టి దానిని విడువక సేవించినట్లయితే, మిమ్ము ఆరోగ్యవంతులను జేయుటయేగాక, మీ జీవన పరమావధియగు ఆనందానందమును తప్పక యొసగును.

ఆయుర్వేదాశ్రమం, లిమిటెడ్
టి-నగర్... మద్రాసు.
EASTERN. 378.

మోడల్ లాడ్జి - మద్రాసు
బ్రాహ్మణభోజనం, గదులు, పేపర్లు, అన్ని సదుపాయాలేగాక, ప్రత్యేక ఆదరాభిమానాలతో ఆహ్వానిస్తున్నాం ఒకసారి దయచేయండి.
ఇట్లు,
తన్నీరు నరసింహులుశెట్టి,
165, గోవిందప్పనాయక్ వీధి - మద్రాసు.

పక్షవాతమునకు
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తుల జేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) - పంతపేట - నెల్లూరు.

జీవమిత్ర సీసా 1-కి రు. 1—8—0
పల్చనైన యింద్రియమును గట్టిపర్చి బలము కాంతి వీర్యవృద్ధి సంభోగశక్తి నిచ్చును.
యమ్. వి. శాస్త్రి అండ్ కో,
ముప్పవరం. పెదదేవిపోస్టు. (వయా) ఒంగోలు.

ప్రమేహభాస్కర (రిజిష్టరు)
సమస్త స్త్రీ వ్యాధులు. మేహశాంతులు. గ్రంథులు, వ్రణములు, కరిమేహము, ప్రారంభకుష్ఠు మున్నగు వ్యాధులను పారదోలుటకో వజ్రాయుధము. గుణహీనమని ఋజువుచేయువారికి రు 100/లు బహుమానము. మా రేటు లాగు పదిరకములగా పంపుదుము. వెల (1నెల) 120 మా. రు 8—0—0 లు పోస్టుఖర్చులు వగైరా ప్రత్యేకము.
అడ్రసు:—విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల, ఒంగోలు.

## భవన నిర్మాణనిధి రు 406.

| | |
|---|---|
| శ్రీ నెల్లూరు గోవిందురెడ్డిగారు | రు 150 |
| గుత్తంపూడి వెంకటసుబ్బానాయుడుగారు | .. 116 |
| చల్లాయపాలెంరైతులు 1 వ్వెనైడు మొంగొంతమందాన్నం(ఆక్రయంపు)మూరు | 140 |
| కల్లు | రు 406 |

పైరించారు దాతలకు మా కృతజ్ఞతా పూర్వక వందనములు.

—నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగ్ ఎడిటర్.

## పెండ్లికట్నం రు 5 లు.

శ్రీమాన్ గోపాలనాయుడుగారికిన్ని - పెనుకు లక్ష్మీదేవమ్మగారికిన్ని తే 23-2-47 ది నెల్లూరు మూలస్థల వేణుగోపాలస్వామివారి దేవస్థానములో జరిగిన వివాహసందర్భమున వధువరులకు జమీన్‌రైతుకు రు 5 లు కట్నమిచ్చిరి. కృతజ్ఞులము. వధూవరులకు మా యాశీర్వాదములు. —పత్రికాధిపతి.


# జమీన్‌రైతు

వ్యయ. ఫాల్గుణ. శుద్ధ అష్టమి
28—2—1947 :: శుక్రవారం.


## ఇతర దేశాలలో భారతీయుల హక్కులు

సర్వదేశాలు సర్వమానవులకుహక్కు - అన్న సూత్రం ఒక్క శ్వేతజాతులకు మాత్రమే అన్వయిస్తున్నది, వారిమాట చెల్లినంతవరకు నల్లజాతులు నశించిపోతున్నవి.

ఇతరజాతులు యితరదేశాల ఆక్రమించుకొని వచ్చారు వారు ఆ దేశాలలో నిలిచిపోయి స్వదేశస్థులతోకలచిపోయినారు. ఆర్యులు - అరబ్బులు - తురకలు మొదలగు జాతులు స్వదేశస్థుల రూపుమాపలేదు. కాని తెల్లవారి పద్ధతి దీనికి కేవలం భిన్నంగావున్నది. అమెరికాలో రెడ్ యిండియనులు ఆస్ట్రేలియా ఆదిమవాసులు, కనడావారు నామరూపాలు లేకుండా పోయినారు. ఆఫ్రికాలో స్వదేశీయులు అధికమగుటచే హింసలకు హీనపౌరనీతికి పాల్పడుచున్నారు. న్యూజీలండు ఆఫ్రికాదగ్గర పాతాళనేర్పుకొంటున్నది.

దీనితో తృప్తిచెందక వ్యాపారానికి చైనాలో మతవ్యాప్తికి భారతదేశంలో తెల్లజాతుల వారు ప్రవేశించి పాలకుల సహాయంతో స్వదేశస్థుల కంటె ఎక్కుడుగా మాన్యాధికారాల పొందుచున్నారు, యిదే పౌరహక్కునుమాత్రం మా భారతీయులకు తెల్లవారి దేశాలు ఒసంగను యింకను యిష్టపడటం లేదు.

కనడాజనాభా 1 కోటి 15 లక్షలు - విస్తీర్ణం 37 లక్షలా 29 వేల చదరపుమైళ్లు: ఆస్ట్రేలియా ఖండము 29 లక్షలా 74 వేల చ. మైళ్ల విస్తీర్ణంలో 70 లక్షల జనాభాను మాత్రమే కలిగివున్నది. 40 కోట్ల జనాభా గలిగిన భారతదేశవిస్తీర్ణం 15 లక్షలా 47 వేల చ. మైళ్లమాత్రమే: యిట్లుండిగూడ యీదేశాలవారు స్వదేశస్థుల తుదముట్టించి క్రొత్తవారిని చేరనీయకపోవడం యీ యుగధర్మం కానేరదు.

ఆఫ్రికా, చేరినకాదు, తమదాకిరికి చేర్పించు కొనిన భారతీయులకు సామాన్య పౌరహక్కులనుగూడ ఒసంగలేదు. అమెరికా - కనడా - ఆస్ట్రేలియాలలో భారతీయులు స్థిరవాసమేర్పరచుకొనరాదు.

## జమీందారీబిల్లును ఎవరాటంకపెట్టారు?

### మంత్రివర్గమే జాగుజేస్తుంటే, ప్రతికూలవర్గమే ఇంకా త్వరపెట్టింది.

ప్రకాశం పంతులు ఆంధ్రదేశ పర్యటనకాలంలో జమీందారీబిల్లు ప్రసక్తికిలాగబడింది. అనంతర్భంలో నిజంగా ఏమిజరిగిందో నిష్పాక్షికదృష్టితో మనం పరిశీలించడం ధర్మం.

మంత్రాంగం జాగుజేసింది.

కాంగ్రెసుమంత్రాంగం వచ్చి 10 మాసాలైంది. ప్రదానియిష్టానుసారమైనా నేడు ప్రవేశపెట్టనున్న ఎస్టేట్సుల్యాండు రివిన్యూబిల్లు ప్రథమదఫా శాసనసభా సమావేశంనాడే ప్రవేశపెట్టి యుండవలసినది ఎందువల్లనంటే దీనికి కావలసిన ప్రాతిపదిక యావత్తు గతపర్యాయమే 1938లోనే ఏర్పడియున్నది కాబట్టి ఈనాడు ఎక్కువశ్రమపడవలసిన అవసరం లేదు యేమంటే మంత్రాంగం ఏర్పడ్డ ప్రథమమాసంలోనే యీ బిల్లు తెచ్చియుండవలసినది. కాని అట్ల తేలేదు. కేంద్రప్రభుత్వంలో ఏర్పడ్డ చిక్కులతో కాంగ్రెసు మంత్రాంగం మళ్లీ వదలుకోవలసివస్తీతి కింతకిదం ఏర్పడుతూవుంటినది. అవిధంగా ఒకవేళ మన మంత్రాంగం రాజీనామాయివ్వవలసిన గతి తటస్థించియున్నయెడల యీ దఫాగూడా జమీందారీ బిల్లు విర్చిపొయ్యేదేగదా! యీ జాగును యెవరి నెత్తినవేయడానికీలేదు: మనమంత్రాంగమే బాధ్యత వహించవలసి వుంటుంది.

జమీందారీల రద్దు.

వెనకటికి యిప్పటికి కాలం పూర్తిగా మారిపోయింది. ఈదఫా జమీందారీ రద్దుబిల్లు ఎప్పుడో తెచ్చియుండవలసినది. యిప్పటికీ ఆ బిల్లు తేలేదు. నిరుపయోగమైన జమీందారీలరద్దు తీర్మానమొకటి మాత్రం తీసుకరాబడినది. అదీగూడా 31-1-47 తేదినాడు కౌన్సిలులో ప్యాసచేసిన తీర్మానాన్నిగూడ నెలరోజులైనా యీదినంవరకుగూడా అసెంబ్లీకి తీసుకరాలేదు. యీ ఉదాసీనతకుగూడా మన మంత్రాంగమే కారణముగాని యితరులెవ్వరూ బాధ్యులుగారు.

ల్యాండు రెవిన్యూబిల్లు.

ల్యాండు రెవిన్యూబిల్లుపోనీ పంతులువారి అభిప్రాయప్రకారమైనా ఎస్టేట్సుల్యాండు రివిన్యూబిల్లు జనవరి ఆఖరునుండి శాసనసభ జరుగుచున్నను ఫిబ్రవరి 9 వరకు పార్టీలోగూడా ప్రవేశపెట్టలేదు. ఫిబ్రవరి ప్రథమంలోనే ప్రవేశపెట్టివుంటే యీ పాటికి శాసనసభా ఆమోదంగూడా పొందిపోయివుండేది పార్టీమీటింగులో 12 రాత్రి ప్యాసైందిగదా: 13, 14 తేదులలో అసెంబ్లీలో ప్రవేశపెట్టి సెలెక్టుకమిటీకి వేసియుండవచ్చును. కాని అదీగూడ చేయలేదు. యీ అలక్ష్యానికిగూడ మన మంత్రాంగమేగాని అన్యులు బాధ్యులుగారు.

బిల్లులో లోపాలు.

ప్రధానమైనలోపం ఇనాములను యీబిల్లులోనుండి మినహాయించారు. 11 సం॥లనుండి ఎస్టేట్లక్రింద పరిగణిస్తున్న యినాముగ్రామాలను యెస్టేట్లనుండి వేరుజేశారు. యిది కాంగ్రెస్ గవర్నమెంటు చేయదగినపనిగాదు. ఇనాంరైతులకు జస్టిసుప్రభుత్వం కలిగించిన లాభాలనుకూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూడదెరుకుట చాలా శోచనీయమైన కథ! ఇంకా బిల్లులో నీటివసతుల విషయం బాలా అధ్వాన్నంగా వున్నది. శిస్తుల నిర్ణయంకాలహరణానికి కారణమౌతున్నది. ఇట్లే బిల్లులో చాలాలోపాలున్నవి.

రైతులేమికోరుచున్నారు? రాష్ట్రకిసాన్, రాష్ట్ర జమీన్, రాష్ట్రఇనాం, రాష్ట్రకాంగ్రెస్ ఉపసంఘాలన్నీ ఏకగ్రీవంగా కోరిన కోర్కెలివి.—

జమీందారీ రద్దుబిల్లును (తీర్మానమును గాదు) వెంటనే తీసుకరావాలనీ, అది ఆచరణకు వచ్చులోపల అలక్ష్యం జరగకుండా వెంటనే ఎస్టేట్లను ప్రభుత్వము స్వాధీనపెట్టుకొని పరిపాలన సాగించాలనీ, ఆపరిపాలనకు సహాయకారిగా నుండుటకు కొన్ని సవరణలతో (సవరణలు సూచించబడినవి) యీ బిల్లును ఆమోదించవలెనని కోరిరి. సవరణలలో ముఖ్యమైనవి, విధిగా ఇనాముగ్రామాలగూడ యీబిల్లులో చేర్చుట, నీటివసతులు ప్రభుత్వమే చేయించుట. బకాయిబాకీలు తోసివేయుట మున్నగునవి.

వ్యతిరేకపక్షీయుల సహాయం.

నేడు విశ్వాసరాహిత్య తీర్మానానికి సంతకాలు పెట్టినవారంతా రైతులకోర్కెలన్నీ సబబేననీ, జమీందారీరద్దు తీర్మానంకంటే బిల్లే వెంటనే తీసుకరావలసినదనీ, యెస్టేట్లను వెంటనే ప్రభుత్వంస్వాధీనపెట్టుకోవలెననీ, ఇనాంగ్రామాలను యీబిల్లులో చేర్చవలెననీ, 1802 సం॥ శిస్తునిర్ణయం చేయుటానికి సర్వే సెటిల్‌మెంటు అయ్యేటప్పటికి ఏ 10 సం॥లు పడుతుందిగాన వెంటనే ఆచరణసాధ్యమైన మార్పులుండాలనీ వగైరావిషయాలన్నిటిలో పార్టీ సమావేశాల్లో రైతులపక్క గట్టిగావాదించారు. జమీందారీల రద్దుబిల్లు అలక్ష్యంకారాదని పట్టుబట్టారు. కళా వెంకట్రావు, కాశీశ్వరరావుగారలు, తదితరులుగూడా ఈ విషయాల్లోచేసిన శ్రద్ధ మరువరానిది. కాని పీఠానికి ప్రకాశంపంతులే యీ విషయాల్లో సుముఖతచూపలేదని నామట్టుకునేను విచారపడ్డాను. ప్రకాశం పంతులమీద ప్రత్యేకంగా మాకు ఆదరాభిమానాలున్నవి కావునను, వ్యతిరేకవాతావరణం వీస్తున్న దినాల్లో నేనాకరాయి విసరడం ధర్మంకాదు కాబట్టిన్నీ పంతుల చర్యనుగూర్చి యింతకంటె నేనేమిచెప్పలేను.

ఉత్త అపవాదం.

యీప్రసక్తి ఎందుకొచ్చినదంటే ప్రకాశంపంతుల టూరులో జమీందారీ బిల్లువిషయంలో వ్యతిరేకులు అడ్డుపడుతున్నట్లు ధ్వనించే ఉపన్యాసాలు వినవస్తున్నందున మద్రాసులో నేను యీవిషయాలన్నీ ప్రత్యక్షంగా చూస్తున్నందున జరిగిన కథ బైటపెట్టవలసివచ్చింది.

జమీందారీ సమస్యల విషయంలో విశ్వాసరాహిత్య వర్గమంతాగూడా రైతులకు సంపూర్ణంగా సహాయపడినది. ప్రధానిని త్వరపెట్టినది, ముందడుగేసినది, అంతేగాని పూచికపుల్లంతైనా అడ్డుపడలేదు.

ఇనాముగ్రామాలను గూడా యీబిల్లులో చేర్చు చొప్పించేయుటల దానికి ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుని తీవ్రకృషిన్నీ, వ్యతిరేకవర్గంవారి పట్టుదలయున్నూ కారణమని నమ్ముతున్నాను.

కాని ఎన్నితప్పులున్నా, ఇంతకంటె మంచినాయకుడొరికేంతవరకు ప్రకాశంగారిని మాత్రం నాయకుడుగా బెట్టుకొని వ్యవహరించమని సలహాయిస్తున్నాను.

కాని అపఖ్యాతికి కారకులైన తన అంతరంగిక వర్గాన్నంతా ముందుగా తొలగిస్తేనేతప్ప యిది యేమాత్రం సాధ్యంకాదు: సాధ్యంకాగూడదుగూడా.

—— —మా రాజకీయవిలేఖరి.

## నర్సాపురం ఇండ్లదహనం

రాజమండ్రి తాలూకా నరసాపురంలో గత 15 తేది షుమారు 8 వందల యిండ్లు కాలిపోయి పేదలు నిల్వనీడలేక బహుబాధపడుతున్నారు ప్రభుత్వము - ఇతరులు వెంటనే ఆదుకోవలెను.

ముంగార సూర్యరావు.
ప్రెసిడెంటు - పంచాయతీబోర్డు, పుర్ కమిటీ.

అసలు అమెరికాకు నానాదేశాలవారు - జాతులవారువచ్చి, దేశాన్నినింపి దానిని పెద్దదిజేసినారు. కాని యింతవరకు భారతీయులు మాత్రం యిచట పౌరులుకారాదు. అమెరికా మిషనరీలకు భారతదేశం స్వర్గతలము!

యిప్పుడిప్పుడే భారతీయులకు యీ హక్కును ప్రసాదించను ప్రయత్నాలుజరుగుచున్నవి. కనడాలోవున్న 1500 మంది భారతీయులు యీహక్కును పొందుటకు ప్రయత్నములు సాగుచున్నవి. ఆస్ట్రేలియా, ఆసియాజాతులన్నిటికి సమానహక్కు కలిగినదిగా వుండకపోయిన ప్రపంచశాంతికి ఒక చీకుముల్లు కాగలదు. ఈ ప్రతిబంధకాలన్నీ తొలగిపోయిననాడే భూతలం 'ఒకప్రపంచం' కాగలదు.

## అమెరికా దృక్పథము

అసఫ్‌అలీ రాయబారంతో అమెరికా ప్రభుత్వ దృక్పథంగూడ మారినట్లున్నది. వారికి భారత రాజకీయాలు గురుతరాలైనవి. కార్యదర్శి మార్షల్ పత్రికాప్రతినిధుల సభలో బ్రిటీషు ప్రధాని 20 తేది ప్రకటనుగూర్చి వ్యాఖ్యానించినాడు. ఈ పరిస్థితులలో ఇదే ఉత్తమమైన మార్గమనుచు, శాంతియుత స్వతంత్రప్రాప్తి దీనివలననే కలుగుననుచున్నాడు. భారతీయపక్షాలు స్పర్థలమాని సఖ్యతకూర్చుకొనవలయుననియు, అంతఃకలహం హానికరమనియు పలుకుచున్నాడు. అధికార పరిత్యాగానికి కాలనిర్ణయంచేయడం బ్రిటీషువారి సద్భావం ప్రకటించుచున్నదనియు, 40 కోట్ల ప్రజలకు ఒక సమాఖ్యప్రభుత్వం నిర్మింప బడగలదనియు ఆశించుట శుభసూచకము.

—

## మదరాసు రాజకీయాలు * *

—మా రాజకీయ విలేఖరి, మద్రాసు.

అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శంకరరావ్ దేవ్‌గారు రెక్కలగట్టుకొని మద్రాసుకు వాలినారు.

నెహ్రూ పటేల్‌గార్లు ప్రకాశంపంతులకుత్తరాలుగూడా వ్రాశారట ఏమని? ప్రకాశంపంతులు ఆంధ్రదేశ సంచారం ముగించుకొని మద్రాసు చేరారు. ఆంధ్రదేశం పలుప్రాంతాలనుండి ప్రజాసముద్రాలు వస్తున్నవి. వెనక బొబ్బిలిరాజాగారు తంజావూరు కాన్ఫరెన్సుకు రప్పించిన సభ జ్ఞాపకానికొస్తున్నది.

శాసనసభ్యులను ప్రజలెన్నుకొన్నారు. శాసనసభ్యులు నాయకుడ్ని ఎన్నుకోవలె అదీ సాంప్రదాయం. అట్లనే తమ నాయకునిపట్ల తమకు అవిశ్వాసం వున్నప్పుడు దాన్నిగూడా ఆవిధంగానేచూపి మరొకరిని ఎన్నుకొనుట సాంప్రదాయం కాని ఇక్కడంతా తల్లక్రిందులుగావున్నది. ప్రజలను పురికొల్పుతున్నారు. చివరకు అల్లరులకు కారణమై సదకు కాంగ్రెస్‌ప్రతిష్ఠ మంటకలిసిపొయ్యేరోజులు దాపరించినవా అని భయమేస్తున్నది.

ఎప్పుడు అవిశ్వాసం తన అనుయాయులలో కలిగిందో ఆక్షణంలోనే ఒకప్పుడు ప్రధాని హరికృష్ణ మెహతాబ్‌గారి రాజీనామాగోకి పడవేసివుంటే అందరు తన్నే నాయకుడ్నిగా ఎన్నుకొనివుందురు. "నేనుదిగను. నేనువదలుకోను" అని గట్టిగా అసింహాసనాన్ని కౌగలించుకోడం, యింట్లో చక్కదెట్టుకొనవలసిన విషయాన్ని వీధిలోకిలాగడం - యిదంతా వినేవారికి చాలా అసహ్యంగా కనపడుతున్నది.

ఈ మంత్రాంగం రాష్ట్రకాంగ్రెస్‌తో సహకరించిగాని, సంప్రదించుకొనిగాని, వారుచెప్పిందివినిగాని యింతవరకు వ్యవహరించలేదు. యిలాంటి సందర్భంలో రాష్ట్రకాంగ్రెసధ్యక్షుడుగూడా చేతనైతే సర్దుబాటుచేయడం, లేకపోతే దూరంగావూరుకోవడం మంచిదని తోస్తున్నది. యీ మంత్రాంగంవద్దచేరిన అల్లరిచిల్లరమూకంతా అపఖ్యాతిని కల్గిస్తుండ తెలిసీగూడా యీ మంత్రాంగం సరిదిద్దలేకపోతే అలాంటప్పుడు యీ మంత్రాంగాన్ని సపోర్టుచేస్తూ యీబాధ్యతనంతా తననెత్తినపెట్టుకోడం మాకు సుతరాం యిష్టం కనుపించడంలేదు. • • •

యీదినం 1 గం॥కు పార్టీసమావేశంలో యీ అవిశ్వాసతీర్మానం చర్చకురావచ్చును. కాని అవిశ్వాసాన్ని చర్చకుతేనిస్తారో లేక అవసరాన్ని చర్చించవచ్చునా లేదా అనేచర్చకు రానిస్తారో తెలియదు. వ్యతిరేకపక్షీయులుమాత్రం బలంగానేవున్నట్లు కనుపిస్తున్నది. వర్యవసానం వచ్చేవారానికి చేతిలో వెలక్కాయలమాదిరిగ స్పష్టంగా తేలిపోతుంది.

—

# నెల్లూరు నలుమూలల్లో

పెరుమాళ్లనాయుడుగారు తన డివిజనులో గ్రామ సంఘం విషయంలో రాఘవయ్యగారు చక్కగా చేశారని టిక్కెట్ వీరాస్వామిగారి మంత్రిత్వం తనకు ప్రసాదిస్తారేమోననే వ్యామోహంతో పత్రికలకు వ్రాసి యిచ్చినట్లుంది. పెరుమాళ్ళునాయుడుగారూ! మీడివిజనులోకెళ్ళి విచారిస్తేగదా తెలిసేది. మద్రాసులో పగరాంపీఠిలో గూర్చున్న వీకెట్లాతెలుస్తుందయ్యా. యీవిషయంలో కందుకూరు డిప్టీకలెక్టరు వ్రాసిన రిపోర్టులైనా చదివినయ్యా తమకు కండ్లు తెరువవలెనని. • • •

రేచర్ల గోత్రోద్భవులు షణ్ముగంగారి వాకిట్లో దర్శనమిచ్చారు. "అతీవకారుషోజన్మై, సాదా అర్ధులై, యుగోగతికల్పై, పాంటారుపై, మూర్తమర్యాదం తెంటిన" మన రాఘవయ్యవంతుడు.

"నీవేతప్ప నితఃపరంబెరుగ మన్నింపందగునా మమ్మింక. రావే షణ్ముఖంగావవే, మంత్రులనా రక్షింపు షణ్ముగాత్మకా"అని ఆవదమొక్కులమొక్కి మంత్రసాని చెప్పినదంతకంతా తిమావాజెప్పి, అక్కడ స్థానిక పుద్యోగివర్గకు తీసుకొనిపోయి గ్రామసంఘం విషయంలో యిక షణ్ముఖంగారిదే ఫైనల్‌తీర్పుగా చర్యజరిపించమని చెప్పినట్టువంటి వార్తామేను.

షణ్ముఖంగారూ! ఆంధ్రపత్రికలో మీస్టేటుమెంటు చదివితే నవ్వువస్తున్నదయ్యా. ఏ కాకితమో తెలియకుండా చేసేవాడుచేసినానని చెప్పే యం. యల్. ఏ లు మనకు లభ్యపడటం భారతదేశ అదృష్టంగదా! రెండు కాళ్ళు ఒకచోటనే పెట్టవయ్యా!

• • •

సిరమిక్కు ఏమ్మెసందర్భంలో జిల్లాజడ్జిగారిని మధ్యవర్తిగా నియమించారట.

• • •

సంతపేట షైటకమ్మరిపీఠిలోని యినుపసామాను సామూరు సట్‌యువాస్పెక్టరునుగూర్చి ఏ మే మో చెప్పినవి. ఆదపదార్థాంమూలలు ఎవరింటారు! ఆ వివరాలేమిటో తెలిసికొని చెప్తారేంది.

• • •

కొబ్బరినూనె కలికానికిగూడా కనుపడటంలేదు రు 2-5-0 లు కంట్రోలుధరని బోర్డుంటుంది. రాత్రిపూట చీకటిమార్కెట్‌లో కండ్లుమూసుకొని కొనుక్కునేవారికి 6 రూ. పంతున దొరుకుతున్నదని స్టోన్‌హౌస్‌పేట వీధిగలియారం చెప్తున్నది.

* * *

సంటపాలెంలో పొట్టా వెంకురెడ్డి కుమారడంగట్లో కొబ్బరనూనె వీశ 1-9 6 రూపాయలు అమ్ముతుండగా ముత్తుకూరు కానిస్టేబిలు పట్టుకున్నాడని. సోదా చేయగా కొంత కొబ్బరినూనెదొరికినదని వార్త. ఈ వార్తను యెవరన్నా ధృఢపరచగలరా? 1-5-6 అమ్మవలసిన వేరుశనగనూనె, నువ్వులనూనెతో స్నేహంజేసి రు 2-4-0 లు అమ్ముతున్నారు. హెల్త్ కాళ విడురలోతున్నదిగాలోలు.

• • •

క్రొత్తహోటలకు తూర్పున కక్కసుదొడ్లి సుగంధం పోనే మురిసిపోతుంటే టవునులోని కక్కలమంతా తెచ్చిగూడా ప్రదర్శనంజేస్తున్నారని మాటీకొన్సిలు సభ్యులొకాయన అంటున్నారు.

• • •

నరీలు అన్నదాత ఆదినారాయణయ్యగారు క్షయవ్యాధిచే బాధపడుతూ యీనెల 9 తేది అల్లూరులో మరణించారని తెలుపుటకు విచారపడుతున్నాము.

హరిజనసేవకుడు, హిందూతత్వవాది, నిర్మాగమాటి అయిన ఆదినారాయణయ్యగారి మరణం వారులకు ఎంతేని లోటుమచేకూరుస్తున్నది. వారి కుటుంబానికి, వారి బంధుమిత్రులకు మాసానుభూతమును తెలుపుకున్నాము.

* * *

అభివృద్ధిసంఘమువారు పోడ్డుకాదుకు 2500 లు. యితరఖర్చులు 744-3-4. కుల్లు రు 3244-3-4 లు ఖర్చుపెట్టినామని, అదిగాక రు 2056-12-8 లు నిలవలో వున్నదని తెలుపుచున్నారు.

* * *

యల్లాయపాలెంలో 28 తేది ఫుమామహేశ్వర గ్రంథాలయప్రారంభోత్సవంజరిగింది. డిప్టీరిజిస్ట్రారు, గోపీదికం, కవికోకిల, పుణ్యభాషాప్రవీణ, శర్ద నేత్రాస్థానపాసులు మున్నగుప్రముఖులు ఫువన్యసించిరి.

• • •

మార్చి 1 తేది పురమందిరాన రామకృష్ణ వివేకానందుల జయంతి మహోత్సవములు జరుగునని, నిర్వేయసానందగారు ఉపన్యసింతురని తెలుపుచున్నారు • • •

* * *

జయప్రకాశ్‌నారాయణగారు 17 తేది నెల్లూరుజిల్లా పర్యటనలో వారికి అఖండసన్మానమిచ్చుటకు నిధి వసూలుచేయుటలో సహాయపడమని కస్తూరినగర్ లోని నెం 209 రు తి. వెంకటేశ్వర్లుగారు వ్రాస్తున్నారు.

జయప్రకాశ్‌నారాయణగారు 17 తేది వుదయం కందుకూరులో బయలుదేరి కావలి, అల్లూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేటలు చూచుకొని మద్రాసువెళ్ళెదరనిన్నీ వారికి పర్సుయిచ్చుటకు ధనసహాయం చేయమనిన్నీ ఆర్. దేవదానంగారు కోరుచున్నారు.

* * *

22 తేది తిక్కనజయంతి పాఠశాలేధిగాని ఆధ్వర్యాన జరిగింది. శివభారత గ్రంథరచయితలు శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రిగారు తిక్కనామాత్యం కావ్యనిర్మాణ వైభవము"అను విషయమునై చక్కటి వ్యాసమువ్రాసి చదివిరి. వారి తండ్రిగారిచే టిరు 116 ం బహూకరణమును శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు కవిగారికి సమర్పిస్తూ వారి శివభారత ప్రథమముద్రణ ప్రతులన్నీ యింత అచిరకాలము ఎనే చెల్లిపోవుట ఆ కావ్యాధిక్యతకు నిదర్శనమని, పునర్ముద్రణ కవసరమగు ధనమును తామిస్తుమని వాగ్దానముజేసి కవిగారిని ప్రోత్సహించిరి. మరు దినముగూడా రెడ్డిగారింట వారి విద్వద్గోష్ఠి జరిగినది.

* * *

జీవకారుణ్యసభ తిప్పరాజువారిసత్రంవద్ద వైభవముగ జరిగెను. గోపూజ, పశుగ్రాసము, బుద్ధోత్సవము, అంగవికలులకు దానధర్మము, పెద్దల పుపన్యాసములు, రాత్రి చేనేతవారి సుభాష్‌బాబు బుర్రకథ యివన్నీ చక్కగజరిగెను.

• • •

మేనకూరు బందామరెడ్డిగారు తన విల్‌నామా ద్వారా 10 వేల రూపాయలు శ్రీ కస్తూరి దేవి విద్యాలయమునకు ధర్మముజేసిరి.

* * *

| | |
|---|---|
| నవర (మద్రాసు) రు | 67— 8—0 |
| పెంటిటులం | 1—10—0 |

## కడాపటి వార్తలు

మద్రాసు మంత్రివర్గంమీద అవిశ్వాసతీర్మానం సందర్భంలో—ప్రకాశంగారు గతపర్యాయం ఢిల్లీ నుండి రాగానే–నలుగురుమంత్రులు (భక్తవత్సలం, అవినాశలింగం, కుమారస్వామిరాజా, డానియల్‌థామస్) తమరాజీనామాలు నిచ్చారట. వాటిని అంగీకరించమని నలుగురూకలిసి ఒకజాబుద్వారా యిప్పుడు గట్టిగా అడిగారట.

ఇప్పుడు రక్తికట్టుతున్నది నాటకం—

ప్రకాశంగారు రాత్రి 11 పైన కళా వెంకట్రావు, పళ్లంరాజు మున్నగువారందరితో ముచ్చటిచ్చినారు. రంగాగారు మధ్యస్తంచేస్తున్నారు. మిగతవారందరిని నేను చూచుకుంటాను మీరు ఆంధ్రులుమాత్రం మాటచెప్పండన్నారట పంతులుగారు కాని కాలం మించిపోయిందె అని చేతులు వెల్లకిలా వేస్తున్నారు.

నిన్న 114 మంది ప్రతిపక్షవర్గం మైలాపూరులో సభ జరిపారు. విషయం మీరిపోయింది. ఇక రాజీకి గూడ తావులేదు. ఏ కారణమైనా తీర్మానాన్ని త్రోసివస్తే మనం ప్రత్యేకంగా కూడి శంకరరావుదేవు అధ్యక్షతన అవిశ్వాసాన్ని ప్రకటిస్తామనుకున్నారట. మిగతవేర్పాట్లు. కట్టుదిట్టాలు, ధృఢంగా చేసికొని వున్నారట.

కార్యదర్శుల్లోకూడ కొందరు రాజీనామా పెట్టవచ్చును. తరకు ప్రకాశంగారే రాజీనామా పెట్టవచ్చును.

ఒక్కొ పెంపుడు ఒక్కొవిధంగా వినవస్తున్నది.

## రాఘవయ్యగారుచేసిన ఘనకార్యాలు

గురిపెందపూడి చెరుకూరు రామిరెడ్డిఅనేవాడు కోవూరు శెట్టి చంద్రారెడ్డి పశువులను దొంగతనంగా తోలుకపోయి అమ్మినందుకు అరెస్టు. నేను, 6 మాసాలు శిక్ష విధించబడ్డది. యీవిషయం రాఘవయ్యగారికి బాగాతెలుసు. ఎందువల్లనంటే ముద్దాయి ప్రక్క వకాలత్ పుచ్చుకొని ఫీజు లోంచేసియున్నాడుగనుక బాగాతెలుసు

కాని యీ రామిరెడ్డికి యిప్పుడు కనుపూరు పిర్కా డెవలప్‌మెంటు స్కీములో ఉద్యోగం యిప్పించారు మన రాఘవయ్యగారు. అంటే దొంగలను, తోడుదొంగలను ప్రోత్సహించడానికన్నమాట కాంగ్రెస్ మంత్రివర్గం వచ్చింది? ప్రకాశంపంతులూ, ఏలాంటి దెసపుకుసులను దగ్గరచేర్చారండి?

• • •

ఆంధ్రరాష్ట్ర కిసాన్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవయ్యగారిని దర్శించి, దాన్యంధరలనుగూర్చి ప్రస్తావించగా "రైతులు దొంగలు"అని మాట్లాడినాడట. రైతులు దొంగలైతే, ఆదొంగలకాళ్ళు బట్టుకొని ఓట్లు సంపాయించుకొని శాసనసభ్యులైన పెద్దమనుష్యులు ఏమౌతారు రాఘవయ్యగారూ?

"సాగితే పడమన్నారు.
జారితే పడమన్నారు"

• • •

3 తేది రాఘవయ్యకు ట్రంకురోడ్డు ప్రాంతం ఒకాయన "నేనాచ్చేవరకు బస్‌రూల్లు సెటిల్‌చెయ్యొద్దని" టెలిగ్రాంగొట్టినట్లు తెలుస్తున్నది.

"దొంగలుదొంగలు వూళ్ళుపంచుకొన్నట్లున్నది!"

• • • శివోహం.

ఒకరోగికి హాస్పిటల్‌లో బెడ్‌యివ్వమని ఆరోగ్యమంత్రిణిగారికి రాఘవయ్య వుత్తరంవ్రాశారట. అది హాస్పిటల్ డాక్టరునడగవలసిన విషయంగాని, తనకు సంబంధించినదిగాదని ఆ జాబుమీదనే వ్రాసి ఆమె త్రిప్పికొట్టిందట. —— —కాంగ్రెస్‌వాలా

## తాలూకా కాంగ్రెసు ఎన్నికలు

కనిగిరి తా॥ కాంగ్రెస్‌ఎన్నికలు:- నామినేషన్లు 27 తేది, ఎన్నికమార్చి 9 తేది, ఓట్లు లెక్కించుట 10 తేది. తాలూకాకార్యవర్గ ఎన్నిక 11 తేది మహాసంఘ ఎన్నికలోద్యోగి—

దర్శి తా॥కాంగ్రెసు ప్రధానకార్యదర్శి ఎన్నిక మార్చి 1 తేది క్లబ్బులో జరుగును

ఉదయగిరి: తాలూకాకాంగ్రెస్ కార్యవర్గ ఎన్నికలు మార్చి 4 తేది దుత్తలూర్లో—హనుమంతరావుగారిచే జరుపబడును.

——

కిరసనాయిలు ఫిబ్రవరి 1 తేదినుండి నెలకు 3 సీసాలు దొప్పున యిస్తారు.

* * *

కొత్తపైప్రాయివద్దాక తీసు - జిన్నా లొంగకపోతే కాంగ్రెస్ - నెహ్రూను జిన్నాకోరలయమని బలవంతపెట్టవచ్చును.

* * *

యికమీద పెళ్లిళ్లలో 100 మంది భోంచేయవచ్చును.

## స్థిరాస్థి యీలం

8-వ పేజి తరువ

హక్కుదార్యతయున్నా క్రయం రు, 80—0—0

4. టిటో గ్రామంలో పంపకంకాకుండా వుమ్మడిన నిలిపివుంచే మెట్టభూములు వగైరాలలో ప్రతివారి వగైరాలకు హక్కుగం 1/12 భాగంకు రాబడే భూమి యు 5-0 లలో ప్రతివాదికి నమిష్టిన హక్కుగం 1/8 భాగం యు 0-83⅓ భూములున్నా అందుకు సంబంధించిన బాధ్యతయున్నా రు 50—0—0.

5. బందంకిగ్రామం మెట్టభూములకు అగ్రహారం చెరువునీళ్లు యిచ్చినందుకు రాబడే వీటితీరువలో ప్రతివాది వగైరాలు 1/12 భాగముకు ప్రతిసంవత్సరం రాబడే రొఖం షుమారు రు 48-0-0 లలో ప్రతివాదికి నమిష్టిన హక్కుగం 1/8 భాగం 8-0-0 లు వరుమానం షుమారు క్రయం రు. 45—0—0.

పెనుమర్తి సత్యనారాయణ, వాదిప్లీడరు.


# కాలంమారిపోయింది!

కాలంతోపాటు నాగరకత దానంతటదే మారుతున్నది !

దాన్ని గమనించినవారే నవనాగరికులు!

**వారిఅభిప్రాయాలననుసరించి నడచుకునేది మేమే!**

అవుద్దేశంతోనే తెలుపుకున్నాము నేడుదిగిన సరుకులవివరం

నిరుద్యోగి — పెద్దవుద్యోగి — పేద — మహరాజు — అందరకూ అందేటట్లు

కోయంబుత్తూరు—పుల్లంపేట—వెంకటగిరి

బెంగాలు—బెనారసు—బెంగుళూరు సలీసులోను—వి౭వలోను

సిల్కు—నూలు—చీరెలు

ఇంకను మధుర—సేలం ధోవతులు, కండువాలేగాదు కావలసిన రకాలన్నీగూడ రప్పించబడినవి.

# భారతీమార్టు

**399 ట్రంకురోడ్డు, నెల్లూరు.**



మహాత్రిఫలాదితైలము

రక్తపోటు — నిద్రాభంగము — శిరోభ్రమ
మనోదౌర్బల్యములకు.
కల్పాశ్రమము :: నెల్లూరు

పెండ్లిండ్లకు
పేరంటాళ్లు పోయిరావాలంటే
మా పట్టుచీరెలు కట్టుకపోండి.
★
ప్రొప్రయిటర్సు. శ్రీ
రాయవరపు శంకరయ్య & సన్సు రామకృష్ణ స్వదేశీమిల్సు
ట్రంకు రోడ్డు :: నెల్లూరు.

9500 కేసులు నయమయినవి.

టాన్సినాల్
TONSINOL
గొంతుకండలకు కత్తికోతలేని మందు.
40 రోజులకు రు 9 లు. 20 రోజులకు రు 5 లు.

నాష్ట్రినాల్
NOSTRINOL
ముక్కుకండలకు, తలనొప్పికి వాసనతెలియకుండుట,
పీటికి అపరేషనులేని మందు.
పెద్దబుడ్డి రు 4-8-0, చిన్నబుడ్డి రు 2-8-0.

వీ. పి. చార్జి రు 0—14—0 లు. అన్ని మందులషాపుల్లో దొరకును.
కష్టతరమైన కేసులలో మా టాన్సిల్సు స్పెషలిస్టు డాక్టర్ డి. అప్పారావు L.I.M. గారి సంప్రదించండి.
టాన్సినాల్ లేబరేటరి. 63 గోవిందప్పనాయకన్ వీధి - మద్రాసు.

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు మెదడుకు అద్భుత
మైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును.
తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల
మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అంద
మును కాంతిని కలిగించి సుగంధ పరిమళము
వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపర
చును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు
ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును
మీ సహవాసులును ఆనందమునొందుడు.
సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని
చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును
కొన్నిబొట్లు మీ చేరుమాలపై చల్లుకొనినచో చుట్టు
ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.
శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.
Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.

కుష్టు ★ బొల్లి
వగయిరా మేహమన్నులు, సెగ, సవాయి, వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
వెంటనే క్యాటలాగుకు వ్రాయుడు.
జీ. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు).
గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా. (వయా) తణుకు.

జమీన్‌రైతు : సంవత్సరం చందా రు. 5—0—0. 6 నెలలకు రు. 2—12—0.

"మనమిద్దరం"



ఒకపాత్ర

## మళ్లీవచ్చినగ్రామోద్యోగాలు

1940—41—42 సంవత్సరాల్లో రాజకీయ పోరాటంలో పూడిపోయిన గ్రామోద్యోగాలు యీక్రింది వారికి మరల యివ్వబడినవి.

| | |
|---|---|
| 1. షేక్ నిశారిసాహెబ్ | కృష్ణజిల్లా |
| 2. షేక్ పకీర్‌మహమ్మద్ | .. |
| 3. డి. సత్యప్రసాద్ | .. |
| 4. కె. లక్ష్మీనరసింహం | గుంటూరుజిల్లా |
| 5. వి. సుదర్శనరావు | .. |
| 6. పి. శ్రీరాములు | .. |
| 7. కె. సుబ్బారెడ్డి | .. |
| 8. కె. బ్రహ్మానందరెడ్డి | .. |
| 9. హెచ్. శ్రీరాములు | కర్నూలుజిల్లా |
| 10. హెచ్. రామారావు | బళ్లారిజిల్లా |
| 11. లచ్చుమ | .. |
| 12. హంపేశ | .. |
| 13. డి. రామచంద్రారెడ్డి | అనంతపురంజిల్లా. |
| 14. యన్. రామలింగారెడ్డి | చిత్తూరుజిల్లా |
| 15. డి. నంజీవిరాజు | .. |
| 16. యం. వీరరాఘవరెడ్డి | నెల్లూరుజిల్లా |
| 17. వి. పెంచలనరసారెడ్డి | .. |
| 18. రావి అచ్చయ్యనాయుడు | .. |
| కలెక్టరు అర్జువని తలిస్తే క్రిందివారికిగూడ | |
| 19. జి. వెంకటలక్ష్మీనారాయణ | గుంటూరుజిల్లా |
| 20. ఆర్. పోతరాజు | .. |

**సవరణ:**

గతసంచిక 6 పేజీలో "సంగమేశ్వరం ప్రాజెక్టు పరిశీలన"అను శీర్షికలో సంగమేశ్వరం అనుటకు బదులు సోమేశ్వరం అని చదువుకోవలెను. జ.సం.

## జమీన్‌రైతుల చెప్పరాని ఘోష

(3-వ పేజి తరువ)

కట్టించినట్లయితే యింకను పదిగ్రామాలకు యెక్కువ పారుదలకాగలదు.

1913—14 లో వరదయ్యపాలెంకు దక్షిణాన పాములకాల్వకు ఆనకట్ట కట్టి రిజర్వాయరును ఏర్పరచాలని ప్రబోజాలవుండింది. దీన్నిబట్టి అప్పుడు గూడ యిది యెంతప్రాముఖ్యత చెందిందో చూడండి. సుమారు 30 సంవత్సరాలక్రితం ఎస్టేటువారు పాములకాల్వకు ఆనకట్ట కట్టించుతామని రైతుల నుండి యెకరాకు 2, 3, 4, రూపాయల చొప్పున శిస్తులు అదనంగా లాగారు. కాని వారు ఆమాటే యెత్తుకోలేదు. కాబట్టి యీ యెక్కువగా వసూలు చేసిన శిస్తులనంతా మాకు వాపసుయిప్పించి వెంటనే సదరు ఆనకట్టను కట్టించవలసిందిగా కోరుచున్నాం. వాపసు యివ్వాల్సినశిస్తులంతా లెక్కవేస్తే, కొన్ని లక్షలసొమ్మవుతుంది దాంతోనే యీఆనకట్టకట్టించి కొన్నివేలటన్నుల ధాన్యాన్ని పండించేట్టు చేయవచ్చు

అద్యయికరి ప్రభుత్వంవారు ఇటీగేషన్‌చట్టాన్ని అమల్లోపెట్టకుండా జమీన్‌దార్లతో చేతులుకలుపు కొని యేలిపోయారు. కాబట్టి దాన్నివెంటనే అమలు పరచి చెరువులరిపేరు చేయించప్రార్థన.

పాములకాల్వకు ఆనకట్టకట్టే ఏర్పాటును వెంటనే చేయించవలసిందిగా కోరుచున్నాము

27.7.46 లేది యీవిషయాన్నంతా మెమోరాండంద్వారా రెవిన్యూమంత్రిగారికిగూడ తెల్పుకున్నాం. కాని మా పరిస్థితిమాత్రం యింకా అధ్వాన్నమై పోతున్నది. —ఆగ్రామరైతులు.

సంపాదకలేఖ.

## దొంగదారిన ధాన్యం పోతున్నది

గతచిన సంవత్సరము మా కందుకూరు తాలూకాలో మిగులుధాన్యము పండిన రైతులు గ్రామాధికార్ల సహకారంతో ధాన్యము ప్రొక్యూరుమెంటుకు ఇవ్వకుండా నిలువచేసికొనిరి. గ్రామంలోవుండే పేదలకు [illegible]మైనదరలకు యివ్వెదమనియు, ఇతరచోట్లకు ధాన్యము గవర్నమెంటువారు పంపినయెడల గ్రామస్థులు బాధపడుదురనియుచెప్పి పేదలను మోసగించిరి. తిరిగి సమయమురాగానే ధాన్యము గ్రామంలోని పేదలకు యివ్వక యితరచోట్లకుఅమ్మి అధికలాభములను సంపాదించిరి.

ఈసంవత్సరము యిదేవిధముగా చేయించుచున్నారు. ఇప్పుడే (అనగా పంట కల్లాంలోనే) పుట్టి 1 కి రు 275 లు మొదలు రు 300 వరకు అమ్ముకొనుచున్నారు. పెద్దగ్రామాదులవారు రాత్రిపూట ధాన్యమును తోలుకపోవుచున్నారు. తాలూకా ఆహార కమిటీమెంబర్లు, వారి యులాకావారు ధాన్యమును (వడ్లను) అమ్ముకొనుచుండుటచేత ఏర్కా సప్లయి ఆఫీసర్లు తాలూకా సప్లయిఆఫీసరు మౌనమువహించుచున్నారు.. గొప్పవారు పూరుకున్నందున గ్రామకమిటీలు నిద్రపోవుచున్నవి.

పేదలు చేయునదిలేక పూరుకొనుచున్నారు. మా తాలూకా కమిటీయెన్నికలు ఒక్కొక్కటి మూడు పర్యాయములు జరిగినవి. అప్పటి వట్నందాకాపోయినవి. ఎన్నికలంత్రై ప్రాకులాడిన తాలూకా కమిటీ మెంబర్లు కొంచమైన శ్రద్ధవహించి యీ బ్లాకుమార్కెట్టులో వస్తుపోకుండా చేయుటలేదు.

రోడ్లమీద కాపురలచేసిన యీ వ్యాపారము అరికట్టవచ్చును. ప్రభుత్వం యీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసికోవాలి. —కరవది శేషగిరిరావు.
—పోకూరు.

## అడవుల్ని భక్షించేస్తున్నారు.

1 అడవుల రక్షణచట్టం అమలులోకివచ్చి నాలుగునెలలయినప్పటికీ జమీందార్లుమాత్రం అడవుల్ని కొట్టించటం మాననేలేదు.

2 రైతులు ప్రభుత్వానికి అప్లికేషన్లు పెట్టుకొన్నప్పటికీ అధికార్లు నెంబరుబడి ఎంక్వయిర్లంటు జరిపివేస్తున్నారుగాని అడవుల్నికొట్టడం తక్షణమే నిలిపే యేర్పాట్లు చేయటంలేదు. అందువల్ల ఆచట్టం ఆచరణలో రైతులకేమీ ఉపయోగించకపోతున్నది.

3 అడవులు కొట్టటం అవమని రైతులాక్షేపణ చేస్తే ఎస్టేటుదార్లు వారిమీద తప్పుడుకేసులు పెడుతున్నారు.

4 తక్షణమే ప్రభుత్వం ఈవిషయంలో జోక్యం పుచ్చుకొని రైతులమీద పెట్టబడిన తప్పుడుకేసుల్ని రద్దుచేయాలి. ఎవరెవరు అడవుల్ని కొడుతున్నారో తెలిసికొని వెంటనే వాటిని నిలిపే యేర్పాటుచేయవలెను. లేకపోతే ఈచట్టం అమలులోకి వచ్చిగూడ ప్రయోజనంలేకపోయింది.

పి. రాజగోపాలనాయుడు.
చిత్తూరుజిల్లా రైతుకాంగ్రెస్ అధ్యక్షుడు.

## డిటెన్యూలయెడల ప్రభుత్వాభిప్రాయం

పాఠశాలలనుంచి, కళాశాలలనుంచి, విద్యార్థులను పబ్లిక్‌పరీక్షలకు పంపేవిషయంలో జోక్యం కలుగజేసికోవలసిందిగా కోరుతూ ప్రభుత్వానికి చాలా లేఖలువచ్చినవి. కాని ప్రభుత్వం యీవిషయంలో జోక్యంకలుగ జేసికోరాదు. ఈవిషయం కేవలం హెడ్‌మాస్టర్లకు, ప్రిన్సిపాలులకుమాత్రం సంబంధించింది. అయితే అసంఖ్యాకంగా డిటెన్షన్లు జరపడం ప్రభుత్వం సమ్మతించదు. అలా జరగకుండా చేయడానికి తగినప్రయత్నాలు జరిగినవి. ఈ సందర్భంలో చేస్తున్న ఆందోళనకూడా ప్రభుత్వం సహించజాలదు. విద్యావిషయములు సమయంవచ్చినప్పుడు చర్చించి నిర్ణయించుటకు ప్రభుత్వం సిద్ధంగానేవుంది కాని యీవిషయాలు సమ్మెలమూలంగా పరిష్కారమయ్యేవికావు అని ప్రభుత్వంవారు తెలుపుతున్నారు.

# పల్లెటూళ్లు

## గుడ్డలకోటాలు

యీ గుడ్డల కోటాలలో హోలుసేలు డీలర్లకు నూటికిపదివంతులున్న చిల్లర గజం, అరగజం అమ్ము కునేవారికి కొన్ని పెరవంటు—కమీషను వున్నది. హోల్‌సేలుడీలరు ఒకే అనెంబరుమూటవారికి ఇవ్వరా అవి చెప్పుమ యుందుకు యితనికి నూటికి పది రూపాయలు కమీషను। గజం రెండుగజాలు కొర్చి కొర్చి అమ్ముకునేవారికి పత్యేకమీషనులో నెల్లూరికి రానుపోను ఖర్చులు ఖర్చులర్చు పైనాపికివడ్డి ఇవన్నీ లెక్కచూచుకొంటే నూటికి రెండో మూడో మిగులును. యిది యిన్నూరు మున్నూరు రూపాయల కోటావారికి నెత్తికి చేతుచేవస్తవి. పైగా మాకుమంచి గుడ్డ యివ్వలేదని నాకు రోవతియివ్వలేదని నాకు పెదవముంచతు కట్టుకునే చీరయివ్వాలని యింకా యేమేమో వక్షట్కాలాలు దండిగా తగులును. గనుక హోలుసేలు డీలర్లకు నూటికి ఒక్కరూపాయి కమీషనుయిస్తూ యీ చిల్లరడీలర్లకు నూటికి పది రూపాయలుచేసిన బ్లాకుమార్కెటులో ఒకచెవ్మవిరిగిపోగలదు. హోలుసేలుడీలర్లు పనానికి ఎన్నోవంపద సంపాదించుతున్నారు. యిన్నివందల సంపాదన ఏంపేరికిశావలెనో తెలియకున్నది. ఒకమనిషికి ఇంత సంపాదన అని నిర్ణయించుట చాలాబాగుండును.

## నూలువ్యాపారము

ఒక్కొక నూలుపెట్టెకు రెండురూపాయల ఆదాయముతో అమ్మటకు ప్రభుత్వము వుత్తరువుచేసి యున్నది. యింత ఆదాయము వీరికి అనవసరము. మనుపు యుద్ధాపికిపూర్వము పెట్టెకు 0-1-0 లేక రెండణాల ఆదాయముతో అమ్ముతుండినారు. కనుక చేనేతవారికి సంపాదనవున పనిలేదని వారితక్యమునకు మాయన వారికిచ్చే రెండుపెట్టెలలో నష్టకోమని నారు. అట్లే యీమాలు అమ్మేవారికిని యేం చేయరాదు. వీరికి భోజనమునకేగాక బిడ్డపిడ్డలతరమునకు వుంచుకోను పీలగునట్లు ఆదాయమిప్పించవలసిన అవసరం యేం కలిగినదో తోచకున్నది గాన యీ విషయమును పరిశీలించి తగిన ఆదాయము పొందునట్లుచేసి మిగతను తగ్గించిన చీరసాదలు నెత్తిందువు కొంచము తగ్గగలదు.

—కారంశెట్టి వెంకటరంగంశెట్టి

* * *

బోడనంపాడు: ఒకఅపీసరు తనపికివచ్చేవరకు 3 బస్తాలవస్లు ఒకఅపీసరు భుజంమీద కాలేసి ఎగిరి బావిగుంతలోకి దూకినయిని కమ్యూనిస్టులుబుక్కదలో కాంగ్రెసుపిట్టకథ. —మదురు.

దుగరాజపట్నం: మేమేం రాజకీయ ఖైదీలమా డిటెన్యూలుగా వుండడానికి? —మరియాన్ధరు.

ముప్పవరం: మావూరికి. చోడవరానికి కలిపి పోస్టాపీసుపెట్టారు. సంతోషం। —వెంకటేశ్వర్లు

సైదాపురం: కొన్ని మైకాగనులవారు బట్టాదారులింకా ఇవ్వవలసివున్నారు. దయచేసి యిప్పించండి పేదెన్నికగన్నదాతలారా! —కార్మికులు.

అంజవరంకొత్తపల్లె: రైతులు కూలీలు షుమారు 500 మందిచేరి 2 తేదీన రైతుకాంగ్రెసు సంఘాన్ని స్థాపించుకున్నారు. అధ్యక్షుడు: యం.వి. సుబ్బరాజు. కార్యదర్శి: కె.వి. నరసయ్య. —ఓ. వి.

ఉదయగిరి: పోస్టుటపా ఆలస్యంగా వస్తున్నది దయచేసిగమనించండి సూపరెంటుగారూ! —నంది.

* * *

తాలూకాకు 1,10000 జనాభావున్నది. కిరసనాయిలుకోటా 300 డబ్బాలు. పూటికి ఒక డబ్బాన్నా రాదు.ఎక్కించండి. అసలు పంచకంగూడా తాలూకాలో జనాభానుబట్టి నిర్ణయించక. ఎగాదిగా వున్నది సరిదిద్దండి. —చంద్రశేఖరరెడ్డి, తా. కాం

నూజాజుపేట: బోర్డుహైస్కూలు పాతవిద్యార్థి సంఘం పునరుద్ధరింపబడింది. ఏప్రెలు కడపటివారంలో వార్షికోత్సవం జరపదలచారు. పాతవిద్యార్థులంతా తమ విద్యార్థిజీవితాన్ని ఒకసారి తలచుకొని ఆ సంతోషంలో యీసంఘానికి సాయంచేయండి సభ్యత్వచందా రూపాయనుండి ఐదువాక.

—కె. రాజగోపాల్‌రెడ్డి, కార్యదర్శి

వేములపల్లె: కొబ్బెరనూనె రొత్తగా దొరకడం లేదు. ముందు సహకారసంఘాల్లో కొబ్బెరనూనె స్టాకుచేసిగదా తర్వాత కంట్రోలుపెట్టాలం యీ ప్రకారంగారు. —కోటేశ్వరరావు.

కొండవి: సప్లయి సరిగాలేదు. ఒకాయనకు 50 మూటలయితే.యింకోఆయనకు యేమీలేదు. యిది తమాషా అనుకున్నారా? —కార్డు.

బెరుసుపల్లె: మేమేమి పాపంచేశాము? నవంబరు, డిసెంబరు నెలల కోటాలు అందరకూయిచ్చి మాకుమాత్రం యెగవేసింది ఇకోన్ధండర్‌బట్టె।

—గుడ్డలేనివారు.

బ్రాహ్మణక్రాక: మావూరి మల్లరాసుల లెక్కలందగండి యెవరన్నా చూస్తాం। —గజంబట్ట.

వెలిగండ్ల: యీ ఎవ్. ఎస్. ఓ ఎప్పుడూ ఎక్కవుంటాడో చూచినవాళ్లు నిజం చెప్పండి.

* * *

ఈవూరికి రోడ్డువుండాలని యెంతోకాలాన్నుండి మొరపెట్టుకుంటున్నారు. పోవడానికి దారుగబండ్లు కూడాలేవు. మునలీ ముతక మహాబాధపడుతున్నారు. దిక్కెవ్వరు ప్రహ్లాదుకు। అనేవిధంగావుండ ఇక్కడ.

* * *

ఈపిర్కాలో కాంగ్రెస్‌సంఘం చాలా అవసరమై వున్నది. గాంధీపేరు తెలియనివాళ్లు మహ్వారక మంది వున్నారు.

• • •

వందువగండి పాలేరుప్రాజక్టు ఈ ఫిర్కాలోనే వుంది మీ టూరులో దీన్ని శాంక్షన్‌చెయ్యండి భక్తవత్సలంగారూ.

* * *

ఈ వెలిగండ్లఫిర్కాలో ఎక్కువ గ్రామాల్లోని రాగిపైరుకు తెగులువచ్చింది. నీరు పెట్టినను పైరు దినదిన ఎండిపోతున్నది. వ్యవసాయశాఖ ఏమైనా శ్రద్ధతీసుకోగలదా? —ముసాఫిర్.

| | | |
|---|---|---|
| నావూరు: | తాటిచెట్లపీడన రు 210 లు | |
| | కొన్నూరు బండ్లక్రింద | 80 |
| | చిల్లరగా | .... |
| | కుల్లు | .... |

యీ సమస్య పరిష్కారానికి 20 వేలు బహుమానం. ప్రతి పోటీదారు పావలా ధరావతు చెల్లించాలి. పరిష్కారాలు మావూరికి చెరిపోనుద్వారానేసంపాదం నేది ముఖ్యనిబంధన. —కమిటీ

కందుకూరు: బో. హైస్కూల్లో రేపు 1 తేది శ్రీ. శే. నందుల పురుషోత్తంగారి ఛాయాచిత్ర ఆవిష్కరణ మహోత్సవం జరుగుతుంది. —శ్రీకృష్ణయ్య.

దుద్దుకూరు: ఫిర్కాగ్రామ ఆహారకమిటీసభ్యుల సమావేశము కొప్పెరపాడుకో 18 తేదిజరిగి ప్రకాశంగారి యందు విశ్వాసాన్ని ప్రకటించి మంతెన వెంకటరాజుగారి వర్ధను ఖండించిరి.

—వెంకటేశ్వరరావు.

రావినూతల: గ్రామరిపైలు రైన్‌డీలరును షాపు లెక్కలు చూపించమని తా॥ కాం॥ కార్యదర్శి కోరగా నిరాకరించాడట. —వెంకటేశ్వరరావు.

చిలుమూరు: 29 తేది గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి వెనిగళ్ల సత్యనారాయణగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ఇప్పటి ధాన్యం ధరలవల్ల రైతులకు గలుగుతుందే నష్టాన్నిగూర్చి అధ్యక్షులవారు వివరించుతూ - కపినం రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్, కాంగ్రెసుసూచనప్రకారమైనా రేట్లనేర్పరచాలన్నారు. —రామమూర్తి.

చినఅన్నలూరు: ఫిర్కా గ్రామకమిటీ సభ్యుల అధ్యక్షత ప్రథమసమావేశం గత 28 తేది కుదుముల దిన్నెపాడులో జరిగి: ప్రతినెలా యిదేమాదిరి సమావేశం అవుతుండాలని. అధ్యక్షులు ప్రజల సౌకర్యాలకు చేసినపనులు ఆ సమావేశాల్లో తెలుపుతుండాలని. సభ్యత్వరుసుం రూపాయని, వగైరాతీర్మానాలు చేశారు. —వెంకయ్య

గూడలి: వుండీ దరిద్రుడే మాజనార్దనుడు।

——   —గిరి

రేపాల: ఆజాద్ హింద్ గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవం పములపాటి సత్యనారాయణగారి అధ్యక్షతను. కొరపాటి లింగరాజు. వాదారి వేంకటరమణయ్యగార్ల వుపన్యాసాలతో వైభవంగా జరిగింది. —కృష్ణ

---

**22-3-47 ♣ శనివారం**

నెల్లూరు పురమందిరమున

## — బాలనాగమ్మ —

కామాక్షీదేవి—విశ్వనాథ్—కన్యాశ్రీ—చంద్రదాల యీనాటకము కాంట్రాక్టు కోరువారు నాతో మాట్లాడవచ్చును.

లలితకళానిలయం } నెల్లూరు.   యం. వి. రెడ్డి, కార్యదర్శి.

---

కనిగిరి డి. ము. కోర్టులో.

అసలు నెం. 334 / 46.

లంకా నరసింహాయ్య .... వాది.

1. పీతలే వెంకటప్పయ్యవగైరాలు }
5. లంకా లక్ష్మీనర్సయ్యాలమవారికి } ప్రతివాదులు.

యీ నెంబరున వాది మీవగైరాలంపైన రు 48-15-0 లు రాబట్టుకొనుటకు దావాచేసినందుకు నోటీసునిమిత్తం తే 7-3-1947 దికి వాయిదావేయబడినది 7-3-47 తేది పురయం 10 గంటలకు కోర్టుకు హాజరుకావలెను. లేనియడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెల్పుకునేది.

యస్. వి శేషయ్య, వాదిఅడ్వొకేట్.

---

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో.

O. S. 771/43 – E. P. 214/46

కె. ఆదిశేషారెడ్డి .... .... వాది.

పట్టా వెంకటస్వామి .... .... ప్రతివాది.

ఈ నెంబరున యిందుక్రింద వివరించిన ఆస్తి యాలంపుగాను తే 24—3—47 దికి వాయిదా వేయబడియున్నది.

కోవూరుతాలూకా తరుణవాయిగ్రామంలో కోరుమెట్ట నెం 167 రు పట్టాదాఖలా కి సర్వే నెం 411/1 రు య 5-53ట్లు శిస్తు రు 3-13-0 లు క్రయం రు 550 లు.

యం. దశరథరామరెడ్డి. వాదిప్లీడరు.

---

ఉచితము! 1947 ఉచితము!

కోరినవారికి 1947 సంవత్సరం మాకంపెనీ క్యాలెండరు ఉచితముగా పంపబడును. నేడే వ్రాయుడు :

N. V. SASTRY & Co.,
Muppavaram P. O. - (via) Ongole

---

## MANAGER WANTED

Wanted a qualified & experienced Manager. Salary according to Qualifications. Apply to the under signed before 28-2-47.

M. Venkatanarayanaiah
*President.*
Kavali Co-operative Stores Ltd.,

---

కావలి డి. ము. కోర్టులో.

O. S. 47/40 — E. P. 305/45

గండవరం దేవస్థానంవారు .... వాది.

గాదేపల్లి గురునారయ్యవగైరాలు } పాకీజా గండవరం— } ప్రతివాదులు.

యీక్రిందివట్టి దాలా స్థిరాస్తిని 8—3—47 తేదిన కావలికోర్టుయెదుట యీలంవేయబడును.

నెల్లూరు రిజిస్ట్రేషను డిస్ట్రిక్టుయిలాకా బుచ్చిరెడ్డిపాలెం సబ్‌రిజిస్ట్రారులో చేరిన కోవూరు తాలూకా కొత్తవంగల్లుగ్రామంలో (1) 2, 4, 6, 7, 8, 11, 12 ప్రతివాదులతాలూకు రాజీనామా డిక్రీప్రకారం పైప్రతివాదులకు హక్కుగల యినాంమాగాణి సర్వే నెం 848/బి రు య 1.2 ట్లలో దేవస్థానం తాలూకు సమిష్టిన సగం యు 0.51 ట్లుగాక కొరవ దక్షిణపు వైపున సగభాగం యు 0.51 ట్లు సర్కారుపాలరు 800-0-0 లు.

యం. వెంకటనారాయణయ్య. వాదివకీలు.

---

కనిగిరి డి. ము. కోర్టులో.

S. C. No. 287 of 1946.

బొగ్గరపు గురుస్వామి & గోనుగుంట కొండయ్య } వాదులు.

చిలంకూరి సత్యనారాయణదాసు ప్రతివాది.

ప్రతివాదికి తెలియజేయడం యేమనగా:- లావాదేవి తాలూకుమ్మా అందుల వడ్డీన్నీ కలిసి రు 64-2-4 లకు వాదులు ప్రతివాదిపైన దావాచేసియున్నారు. నోటీసుకుగాను తే 17-3-1947 దికి వాయిదా వేసియున్నారు సదరు వాయిదా పగలు 11 గంటలకు ప్రతివాదికిగల ఆక్షేపణ కోర్టుకుహాజరయి తెలుపుకోవలెను. లేనియడల ప్రతివాదిపరోక్షమందు విచారించి డిక్రీ యివ్వబడును.

గొంట్లా సత్యనారాయణగుప్త, వాదులతరపు అడ్వొకేట్.

---

Wanted! Wanted!! Wanted!!!
కావలెను! కావలెను!! కావలెను!!!

## ఆంధ్ర పిక్చర్సు డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ,
### హెడ్డాఫీసు : రేపల్లె, గుంటూరుజిల్లా.

పై కంపెనీ ఆఫీసునందు పనిచేయుటకుగాను అనుభవముగల తెలుగుగుమాస్తాయున్నూ, ఆఫీసు గుమాస్తాయున్ను కావలయును. సదరు వుద్యోగములు కావలసినవారు మార్చి 10 తేదిలోగా తమ క్వాలిఫికేషన్లను అప్లికేషన్లతో పంపుతూ వివరములకు రు 0-1-6 లు పోస్టుస్టాంపు పంపిన వివరములు తెలపబడును.

ప్రొప్రైటర్.
ఆంధ్ర డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ రేపల్లె . గుంటూరుజిల్లా.

---

## పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

### డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

| కుంభకోణము బ్రాంచి : | తిరుచినాపల్లి బ్రాంచి : |
|---|---|
| 7, సారంగపాణికోవిల, తూర్పువీధి. | 16, పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం. P. O. |

అన్ని మందులషాపులలోను దొరకును.

---

## విటా - అశోక

### స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్తప్రదరము, ఋతుబాధల, ఋతుబద్ధము, నడుమునొప్పి, నిద్రలేకుండుట బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.

వెల సీసా రు 2-8-0.

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్
ట్రంకురోడ్డు-నెల్లూరు.

# కాంగ్రెస్ క్విట్ ఇండియా వాదం

(మొదటిపేజీ కొరవ)

ప్రజాళిక రూపొందించబడలేదు. కాబట్టి నిర్ణయమైన తరీఖున భారత కేంద్ర ప్రభుత్వమును ఎవరికి అప్పగించ వలెనను విషయము యోచించవలసివున్నది. ఈ అధికారమును బ్రిటీషు ఇండియాకు ఒక కేంద్రాధికారమునకు అప్పగించవలెనా? లేకున్న కొన్ని ప్రదేశాంలో స్థానిక రాష్ట్రప్రభుత్వాంలకు అప్పగించవలెనా? లేక భారత ప్రజాశ్రేయానికి అనుగుణ్యముగ యితరఅధికారానికి అప్పగించవలెనా? అను విషయాలను ముందుగా నిర్ణయించవలసి వున్నది. ఈలోపం రాజ్యపాలనకు అవసరమైన మార్పులు ప్రవేశపెట్టబడును.

సంస్థానాలు.

ఇంతకుముందు ప్రకటించినట్లు సంస్థానాంపై అధికారమును ఏ భారత కేంద్రప్రభుత్వమునకుగూడ అప్పగించము. చరమకాలంవరకు యీ అధికారమును యితరుల అధీనం చేయము. ఆయాసంస్థానాం మధ్య, బ్రిటీషు ప్రభుత్వంమధ్య యీ విషయమై సంప్రదింపులుజరిగి నిర్ణయింపబడును.

ఈదేశంలో ప్రతివ్యక్తి భారతదేశ అభ్యుదయమును ఆశించుచునేవున్నాము. కాని, రాజ్యాంగంలో ఏమిమార్పులువచ్చినా బ్రిటీషు - భారతీయుల సంబంధం మాత్రం విడిపోవుటను ఎవరుగాని కోరరు. భారతదేశాభివృద్ధికి అవసరమైనదెల్ల యీదేశము చేయుచునేయుండును.

కొత్త వైస్రాయి.

వేవెల్‌స్థానే మౌంట్ బ్యాటన్ ప్రభువును వైస్రాయిగా నియమించుచున్నాము — అని అట్లీ ప్రకటించినారు. మౌంట్‌బ్యాటన్ నెహ్రూగారి మిత్రుడు.

— విమర్శన. —

ఈ ప్రకటన చాలా పెద్దమార్పులతో కూడివున్నది. కాని, బ్రిటీషు విధానం శీలతకదానికి పూసరవెల్లి రంగులవలె మారింది. కాంగ్రెసుకోరిన రాజ్యాంగ పరిషత్తునే ఒసంగి యివ్వడు దానిని జీవచ్ఛవం చేసింది. ఈమాటనైనా మార్పక పాలిస్తారనేదానికి ఏమిహామి? క్యాబినెట్ మిషన్ ప్రణాళిక మారిమారి చివరకు రద్దుచేయబడింది. రాజ్యాంగపరిషత్తును నాశనం చేయదలచుకొనిన లీగు కృతకృత్యమైంది.

లీగు మొండితనము - వ్యతిరేకము మన్నింపబడినవి. లీగుసుకొనేకొంది లాభంపొందే టీన్నా యిప్పుడుమాత్రం ఎందుకు దిగివస్తారు? అప్పుడే కరాచిలో పాకిస్తాన్ ఏమాత్రంతగ్గినా అంగీకరించమని చాటినాడు.

వర్గీకరణానికి కాంగ్రెసు అనుమతించలేదు. కాని లీగుకు ప్రీతికరంగా ప్రతిరాష్ట్రము స్వతంత్రమగుచున్నది. తూర్పు-పడమట వర్గాలందులు నాలుగు లీగురాష్ట్రాలు అయినవి. ప్రస్తుతం బెంగాల్ సింధులే అయినప్పటికిని సరిహద్దు సంస్థానాలు క్రమేపి లీగు స్వాధీనం కాగలవేమో? ఈ ప్రదేశంలోనే సరిహద్దు సంస్థానంలో యిప్పుడు లీగు విరోధక వుద్యమాలు లేవదీసింది. కాని యిది పాకిస్తాన్ ఛాయగూడ కాజాలదు. ఒకవేళ సింధు బంగాళములు స్వతంత్రాలైనా, రక్షణకు ఓపికలేనివి. ఆర్థికంగా కేంద్ర సహాయంలేనిదే నిలువజాలవు. అప్పుడే బెంగాలు కేంద్రాన్ని 8 కోట్ల రూపాయలు విరాళమడిగివున్నది.

[illegible] అస్సాం స్వతంత్రమై పాకిస్తాన్ బయటబడుతుంది. అస్సాంకోరిక [illegible]. దీనివలన బ్రిటీషు సహాయంతో లీగు పాకిస్తాన్ స్థాపించుకొనే ఆశలే [illegible] కాబట్టి కాంగ్రెసుతో రాజీకావడమే లీగుకు లాభమని గుర్తెరిగి, రాయబారాలకు దిగునేమో చూడవలసివున్నది.

లీగుపై అభిమానంచూపుతూ, కేంద్రప్రభుత్వంలో సంయుక్తబాధ్యత కుదరకుండాచేసిన వేవెల్ 'డిస్మిస్' చేయబడినాడుగాని, రాజ్యాంగపరిషత్తులేనిదే కేంద్రప్రభుత్వంలేదనిన తమ వాదాన్నే మంటగలిపి కాంగ్రెసుకోరిన మార్పులుచేయలేదు. లీగువారిని బయటకు పంపలేకపోయినదన్నమాట.

రాజ్య పరిత్యాగానికి ఒకతేదీనిర్ణయం కాంగ్రెసు కోరికప్రకారం ప్రకటింపబడింది. దీనివలన లీగు దిగివస్తుందని కాంగ్రెసు అభిప్రాయం. కాని, బిగింపువల్ల తన కోరికలనెల్ల కొనసాగించుకొనిన జిన్నా యిప్పుడు ఎందుకు మెత్తబడతారు?

కేంద్రప్రభుత్వానికి కొన్ని అధికారాలు ఎరిగి, సంయుక్తబాధ్యత ఏర్పడవచ్చును.

లీగ్ మొండికిదిగి స్వాతంత్ర్యగమనాన్ని నిరోధించజాలదు - అని నిక్కచ్చిగా చెప్పివేయుట యీ ప్రకటనయొక్క పెద్దసుగుణము.

సంస్థానాలు రాజ్యాంగపరిషత్తులో చేరడం విజమై, సమాధానం కుదురుటచే పరిషత్తులో చేరనిది ఒక్క లీగే అగుచున్నది. ఇట్టి మంచిఅదనులో పరిషత్తును నిర్వీర్యంచేయడం లీగ్ తృప్తికొరకుగాబోలు!

రాష్ట్రంతోబాటు ప్రతి సంస్థానంగూడ స్వతంత్రం అగును. కాబట్టి భారతదేశంలో కొన్ని వందల రాజ్యాలుఏర్పడి, శక్తిహీనాలై, ఒక్కొకటేక మధ్యయుగ ప్రపంచరూపాన్ని హిందూదేశం పొందవచ్చును. ఇది లీగుకు అత్యంతం కావలసిన పరిస్థితిగా ఏర్పడవచ్చును. పోయినయుద్ధంలో బాల్కన్ క్షేత్రరాజ్యాలగతి పట్టవచ్చునేమో! అంతఃకంహోనికి గూడ యిది దారితీయగలదు.

అట్లీప్రకటన స్పష్టంగాలేక అనేక ముఖ్యాంశాలను మరుగుపరుస్తున్నది. ఇవి పార్లమెంటుచర్చలో తేలవచ్చును. ఈ ప్రకటన భారతీయనాయకులకు ఒకసవాలు: ఈ సవాలును పండిత జవాహర్‌లాల్ అంగీకరిస్తూ, ప్రకటనను ఆమోదించి లీగ్ సహ్యతను కోరుచున్నారు.

ప్రకటన రెండువిషయాల స్పష్టీకరించింది: బ్రిటీషు రాజ్యాధికార పరిత్యాగానికి ఒక సమయు నిర్ణయించేసింది. లీగ్ విరోధంవల్ల రాజ్యాంగ పరిషత్తు పనిని పూర్తిచేయలేకపోయినా స్వతంత్ర ప్రదానం ఆగదు అని ప్రకటించింది.

యిట్లా యీప్రకటన పులుసు లీపిగలిపిన పాసియంవలె వున్నది.

కాంగ్రెస్ - హిందూమహాసభ - లిబరల్‌నాయకులు విశేషభాగానికి ఆమోదమును కనబరచినా లీగ్ యింతవరకు పెదవికదల్చలేదు.

# * స్థిరాస్థి యేలం *

కావలి డి॥ ము॥ కోర్టులో,

N S. C. 516/38.

వాది:—ధూర్జటి రామకృష్ణయ్య.

ప్రతివాది:—ధూర్జటి ఆదిశేషయ్య.

ఈక్రింద వుదహరించిన షెడ్యూలుదాఖలా ఆస్తిని కావలి డిస్ట్రిక్టు మునసబుకోర్టులో తే 3-3-47 దిన బహిరంగయాలం వేయబడును,

— షె డ్యూ లు. —

కావలితాలూకా బలరంకిగ్రామం నెం. 44/2 రు యినాంపట్టా దాఖలా సర్వేనెం. 1268 రు మొదలు నెం. 1330 రు వరకుగల లింగరాజులఅగ్రహారంఅనే గర్భుంక్రింద గుడికట్టు విస్తీర్ణం య 951-37 ట్లుగల భూములలో ప్రతివాది వగైరాలకు హక్కుగల 1/12 భాగం య 79-28 ట్లు భూములవివరం

1. ప్రతివాది వగైరాల స్వంతభూములు:

సర్వేనెం. 35/7 రు గొట్టిపాటి వోబయ్య అ. చిన్నయ్యగార్ల విడదల మిరపదొడ్లవెంబడి మాగాణి

| సర్వేనెం. | మాగాణి. | విస్తీర్ణం. | | శిస్తు. |
|---|---|---|---|---|
| | | | య-సెం. | |
| | వుత్తరంచేను | య 0.40 | 1.98 | 10— 8—0 |
| 38/1 | డిటో | ,, 1.30 | | |
| 38/2 | డిటో | ,, 0.28 | | |
| 44/4 | బొట్లావారిచేను | | 0.82 | 5— 7— 7 |
| 44/6 | డిటో | | 0.77 | 5— 5— 2 |
| 74/4 | డిటో | | 0.29 | 1—14—11 |
| 78/4 | డిటో | | 1-58 | 10— 8— 8 |
| 92/4 | సిద్దయ్యచేను | | 0.38 | 2— 8— 4 |
| 109/6 | పోటుచేను | | 0.75 | 5— 0— 0 |
| 112/2 | దీను | | 0.39 | 2— 9— 5 |
| 113/1 | గణరివారిచేను | | 0.73 | 4—13— 9 |
| 117/2 | డిటో | | 0.32 | 2— 8— 3 |
| 117/4 | డిటో | | 1.16 | 7—11— 8 |
| | | కుల్లు య, | 8.17 | 84— 7— 8 |

ట్లలో సమిష్టిన ప్రతివాదికి హక్కు అనుభవంగల 1/8 భాగం య 1.52 5/8 న్నూ అందుకు సంబంధించిన హక్కుబాధ్యతలున్నూ క్రయం రు 150 లు,

2. డిటో గ్రామంలో రైతులకుతిరాయితీహక్కుగల భూములు.

| | | | |
|---|---|---|---|
| 35/4 | డిటో | 0.10 | 0—13— 4 |
| 36/4 | డిటో | 1.94 | 18— 2— 8 |
| 36/5 | డిటో | 0.10 | 0—13— 4 |
| 36/3 | డిటో | 0.76 | 6—'5— 4 |
| 32/6 | డిటో | 0.80 | 5— 0— 0 |
| 44/8 | డిటో | 1.18 | 7—13—10 |
| 44/7 | డిటో | 1.11 | 7— 6— 5 |
| 56/1 | డిటో | 0.35 | 2— 5— 4 |
| 78/2 | డిటో | 0.78 | 4—10— 8 |
| 78/1 | డిటో | 0.56 | 3—11— 9 |
| 78/5 | డిటో | 1.23 | 8— 3— 2 |
| 77/3 | డిటో | 0.43 | 2—13—10 |
| 113/2 | డిటో | 0.22 | 1— 7— 8 |
| 113/3 | డిటో | 0.20 | 1— 5— 4 |
| 113/4 | డిటో | 0.24 | 1— 9— 8 |
| 113/5 | డిటో | 0.21 | 1— 6— 5 |
| 113/6 | డిటో | 0.20 | 1— 5— 4 |
| 109/3 | డిటో | 1.12 | 7— 7— 8 |
| 92/5 | డిటో | 0.52 | 3— 7— 8 |
| 117/1 | డిటో | 0.48 | 5— 3— 3 |
| 117/5 | డిటో | 1.74 | 11— 9— 3 |
| 92/2 | డిటో | 0.78 | 5— 1— 9 |
| 33/11 | ముఠాం | 0.3 ½ | 0— 5— 8 |
| 22/3 | డిటో | 0.8 ½ | 0—13— 5 |
| 22/4 | డిటో | 0.3 ½ | 0— 5— 8 |
| 22/12 | డిటో | 0— 3 | 0— 4— 9 |
| 22/14 | డిటో | 0— 5 | 0— 7—11 |
| 112/3 | డిటో | 0.25 | 2— 8— 6 |
| 25/3 | పసంతోపు | 0.26 | 1—11—10 |
| 1/1 | మెట్ట | 2.22 | 8—10—10 |
| 1/4 | డిటో | 0.22 | 0—10—10 |
| 50/9 | వాములదొడ్డి | 0— 4 | 0— 1— 0 |
| డిటో | డిటో | 0— 4 | 0— 1— 0 |
| 50/11 | వాములదొడ్డి | 0— 8 | 0— 2— 0 |
| 57/7 | డిటో | 0.17½ | 0— 4— 5 |
| 57/3 | డిటో | 0— 6½ | 0— 1— 8 |
| 24/11 | పొగతోట | 0— 2 | 0— 3— 2 |
| 24/7 | డిటో | 0— 2 | 0— 3— 2 |
| 53/3 | నారుదొడ్డి | 0— 5 | 0— 7—11 |
| 52/10 | డిటో | 0— 9 | 0—14— 3 |
| 24/11 | పొగతోట | 0— 6 | 0— 9— 6 |
| | | 18.57½ | 121— 0— 8 |

ట్లలో ప్రతివాదికి సమిష్టిన హక్కుగల 1/6 భాగం య 3.0 1/2 ట్లు శిస్తు రు. 20—2—8 లున్నూ అందుకు సంబంధించిన హక్కుబాధ్యతలున్నూ క్రయం రు. 250—0—0.

3. డిటో గ్రామంలో వుమ్మడిగవుండే చెర్వులు చెర్వులోతట్లు అనాధివం వాగులు వంకలు వగయిరాలలో ప్రతివాది వగైరాలకు సమిష్టిన హక్కుగల 1/12 భాగం తాలూకు య 46.54 ట్లలో ప్రతివాదికి సమిష్టిన హక్కుగల 1/6 భాగము య 7.75 2/3 ట్లు భూములున్నూ అందుకు సంబంధించిన యావత్తు

కొరవ 5-వ పేజీలో


శ్రీ రేణుకావారు

నెల్లూరు వినాయకలో రెండవవారము

నాదబ్రహ్మమునుండి అమరగానామృతసారమును అనన్య చలనచిత్ర రూపముగా మధించి పంపిన

త్యాగయ్య



నాగయ్య
లింగమూర్తి
రాయప్రోలు
సుబ్రహ్మణ్యం

జయమ్మ
హేమలత
ఇంకను

భారతదేశంలోనేగాదు ప్రపంచములోనే ప్రఖ్యాతి గడించిన కూచిపూడి భరతనాట్యమును యిందులోనే మీరు చూడగలరు.

POORNA PICTORES--BEZWADA.

*Distributors for Andhra & Ceded Districts,*


Printed and Published by N. V. Rama Naidu, at The Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.